WWW.TELUGUJYOTHIDAILY.IN
www.epaperteluguj yothidaily.in
PRGI NO TGTEL/25/A2223

TJ99 NEWS అనుక్షణం జనం కోసం

# తెలుగు జ్యోతి

అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

**విలేకరులు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న తెలుగు జ్యోతి న్యూస్ తెలుగు నపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 97009 59506

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి: 02 | సంచిక: 93 | ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ | గురువారం 13 ఆగస్టు 2026 | పేజీలు : 6 | వెల : 4-00

PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA,SRIKAKULAM




## పార్లమెంట్‌లో ప్రతి ప్రశ్నకు సమాధానం చెబుతా

- ప్రతిపక్షమే సభను అడ్డుకుంటోంది
- విపక్షాల ఆందోళనలపై స్పందించిన అమిత్ షా
- పార్లమెంట్‌లో చర్చకు సిద్ధమే అంటూ వెల్లడి

## మహిళా సంఘాలకు గోదాములు



- ప్రతీ సీజన్‌లో ధాన్యం నిల్వకు ఇబ్బందులు ఎదురవుతున్నందున ఇప్పటి నుంచే కార్యాచరణ
- సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ విషయంలో ఎన్‌డీఎస్‌ఏ సూచనలు పాటించాలి: సీఎం
- ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో నీటిపారుదల, పౌరసరఫరాల శాఖలపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష
- సమీక్షకు హాజరైన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఉన్నతాధికారులు

హైదరాబాద్

గోదావరి జలాలను గరిష్ట స్థాయిలో వినియోగించు కోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఎల్లంపల్లితో పాటు దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల నుంచి సాధ్యమైనంత మేరకు నీటిని ఎత్తిపోయాలన్నారు. ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలోని బోధి పెవెలియన్‌లో నీటిపా రుదల, పౌరసరఫరాల శాఖలపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఎన్డీఎస్‌ఏ సూచనల మేరకే సుందరిళ్ల, అన్నారం, మేడిగడ్డ - మిగతా3లో



## తెలంగాణలో పెరిగిన పోలింగ్ కేంద్రాలు

- కుటుంబసభ్యులందరూ ఒకే చోట ఓటు వేసేలా మార్పులు
- పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణకు ఎన్నికల కమిషన్ ఆమోదం
- రాష్ట్రవ్యాప్తంగా 36,353 పోలింగ్ కేంద్రాలు ఖరారు
- పెరిగిన 368 పోలింగ్ కేంద్రాలు
- కుటుంబసభ్యులందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు వేసేలా మార్పులు

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో పోలింగ్ కేంద్రాలు 36,353కు పెరిగాయి. పోలింగ్ బూత్‌ల రేషనలైజేషన్‌ను కేంద్ర ఎన్నికల కమిషన్ ఆమోదించింది. రాష్ట్రంలో ఇప్పటి వరకు 35,985 పోలింగ్ ఉన్నాయి. ఎస్‌ఐఆర్‌తో పాటు పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియ కూడా జరిగింది. ఒక కుటుంబంలోని సభ్యులందరూ - మిగతా3లో



## పేపర్ లీక్‌ను అరికట్టడానికే ఫాస్ట్‌ట్రాక్ కోర్టు

- 13 మందిపై 20వేల పేజీలతో ఢిల్లీ కోర్టులో సీబీఐ ఛార్జ్‌షీట్
- ఛార్జిషీటులో ఉన్నవి మీడియాలో బహిర్గతం కావడం ఆశ్చర్యకరమన్న కోర్టు
- బాధ్యతాయుతమైన మీడియా ఇలాంటి పనులు చేయకుండా ఉండాలని సూచిన


## జమిలి ఎన్నికలపై కోవింద్ కృషి

- 'జమిలి ఎన్నికలపై కోవింద్ గొప్ప సూచనలు చేశారు'
- మాజీ రాష్ట్రపతి బయోగ్రఫీని ఆవిష్కరించిన మోదీ
- రామ్‌నాథ్ కోవింద్ ఆత్మకథను ఆవిష్కరించిన ప్రధాని మోదీ
- యువత రీల్స్, సోషల్ మీడియా కంటెంట్‌కే పరిమితం కావొద్దన్న మోదీ
- నచ్చిన వారి జీవిత చరిత్రలను చదవాలని సూచన




## 'నీట్ పీజీ పరీక్ష కేంద్రం' మెసేజ్‌ల గందరగోళం

- రాష్ట్రంలోని విద్యార్థులకు ఇతర రాష్ట్రాల్లోని నగరాల పేర్లతో మెసేజ్‌లు
- సాంకేతిక లోపంతో తప్పు సమాచారం వెళ్లిందన్న ఎన్‌బీఈఎంఎస్




హైదరాబాద్

నీట్ పీజీ--2026 పరీక్ష రాసే వైద్య విద్యార్థులను జాతీయ వైద్య విజ్ఞాన పరీక్షల బోర్డు (ఎన్‌బీఈఎంఎస్) సాంకేతిక సమస్య గందరగోళానికి గురిచేసింది. ఆగస్టు 11న పరీక్ష కేంద్రం వివరాలను అభ్యర్థులకు తెలియజేయగా.. తెలంగాణకు చెందిన పలువురు విద్యార్థులకు ఇతర రాష్ట్రాల్లోని నగరాల పేర్లతో ఎస్‌ఎంఎస్‌లు, ఈ-మెయిల్ రావడంతో తీవ్ర ఆందోళన నెలకొంది. అయితే అధికారిక పోర్టల్‌లో అభ్యర్థి ఖాతాలోకి వెళ్లి పరిశీలించగా తెలంగాణలోనే పరీక్ష నగరం కేటాయించినట్టు కనిపించడంతో ఊపిరి పీల్చుకున్నారు. నీట్ పీజీ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఆగస్టు 11న పరీక్ష రాసే 'నగరం'వివరాలను - మిగతా3లో



## నిరసనలు, నినాదాలతో సభ ప్రతిష్ఠను దెబ్బతీయొద్దు

- విపక్షాలకు ఓం బిర్లా హితవు
- ఆందోళన చేస్తున్న విపక్ష సభ్యులకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సూచన
- సభను సజావుగా నడిచేందుకు సహకరించాలని విజ్ఞప్తి

## 47 ఏళ్ల చరిత్రలో తొలి టవర్స్



- క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల టవర్ల నిర్మాణం
- నేడు భూమిపూజ చేయనున్న రేవంత్ రెడ్డి
- క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల టవర్ల నిర్మాణానికి రేపు భూమిపూజ
- కేపీహెచ్‌బీ కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల టవర్లకు నేడు శంకుస్థాపన చేయనున్న సీఎం
- ఇళ్ల దరఖాస్తులకు ఈనెల 15 వరకు గడువు

హైదరాబాద్

క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల టవర్ల నిర్మాణానికి సీఎం రేవంత్‌రెడ్డి గురువారం భూమి పూజ చేయనున్నారు. కేపీహెచ్‌బీ కాలనీలో నిర్వహించే కార్యక్రమంలో సీఎం పాల్గొంటారు. క్యూర్ పరిధిలో 16 నియోజకవర్గాల్లో రూ.807.40 కోట్లతో ఇందిరమ్మ టవర్ల నిర్మాణం చేపట్టనున్నారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులకు ఈ నెల 15 వరకు గడువు ఉంది. హైదరాబాద్‌లోని కేపీహెచ్‌బీ 7, 9 ఫేజ్‌లు, గోకుల్ ఫ్లాట్స్ మధ్యలో ఉన్న అత్యంత ప్రైమ్ లొకేషన్‌లో ఈ ఇందిరమ్మ ఇళ్ల టవర్స్‌ను నిర్మిస్తున్నారు. ఒక్కో టవర్‌కు రూ.10.80 కోట్ల చొప్పున వెచ్చించనున్నారు. ఈ నేపథ్యంలోనే నాలుగింటికి రూ.43 కోట్లు ఖర్చు చేయనున్నారు. సంవత్సరంలోగా దీనికి సంబంధించిన పనులు పూర్తి చేయాలని నిశ్చయంతో ఉన్నారు. మంగళవారం అధికారులు విడుదల చేసిన లేఅవుట్ ప్రకారం ఫేజ్ 1, 2 ఇందిరమ్మ ఇళ్లను ఒకే ప్రాంతంలో నిర్మించనున్నారు. రెండు టవర్లకు కలిపి 5.87 ఎకరాల భూమిని కేటాయించారు. ఫేజ్-1 కింద 480, ఫేజ్-2 - మిగతా3లో

## 'ప్రహార్' వ్యూహం దశలవారీ అమలు

- ఉగ్రవాద కార్యకలాపాలు, తీవ్రవాదాన్ని నిరోధించడానికి, ఎదుర్కోవడానికి ఈ వ్యూహం
- రాజ్యసభలో కొందరు ఎంపీలు అడిగిన లిఖితపూర్వక ప్రశ్నకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ సమాధానం



తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం జాతీయ దినపత్రిక


# ఏ ఐ జి హాస్పిటల్స్ ఆపరేటింగ్ రూమ్‌లో సర్జికల్ ఇంటెలిజెన్స్ ప్రవేశం..

**సర్జికల్ కేర్‌లో తదుపరి తరాన్ని రూపొందిస్తోంది..**
**పోలి పోనిక్స్‌సర్జరీ అమలు అనుసంధానిత, సహకార మరియు సర్జికల్ కేర్ వైపు ఒక అడుగు..**

**తెలుగుజ్యోతి,గచ్చిబౌలి ఆగస్టు 12:**




ఏఐజి హాస్పిటల్స్ జాన్సన్ , జాన్సన్ తో కలిసి పాలి పోనిక్ అమలు చేస్తున్నట్లు ప్రకటించింది. ఇది సర్జరీ కోసం పోలి పానిక్ డిజిటల్ ఎకోసిస్టమ్‌లోని ప్రధాన పరిష్కారం.ఇది సర్జికల్ టీమ్‌లలో సురక్షిత సర్జికల్ వీడియో రికార్డింగ్, రివ్యూ, సహకారం, అభ్యాసం మరియు జ్ఞానం పంచుకోవడానికి సహాయపడేలా రూపొందించబడింది.ఏ ఐ జి హాస్పిటల్స్ భారతదేశం లోనే కాకుండా ఆసియా-పసిఫిక్ మొత్తంలోనూ ఇలాంటి డిజిటల్ ఎకోసిస్టమ్‌ను సర్జికల్ విధానాలకు అమలు చేసే ప్రారంభ కేంద్రాల్లో ఒకటిగా నిలుస్తుంది. ఇది సర్జికల్ ఇంటెలిజెన్స్ భవిష్యత్తు వైపు ముఖ్యమైన అడుగు. ఈ ప్లాట్‌ఫామ్ సర్జికల్ వీడియో, కేస్-బేస్డ రివ్యూ, టీమ్ సహకారం, అభ్యాస వనరులు మరియు నిర్మాణాత్మక అభిప్రాయాలను ఒక కేంద్రీకృత వాతావరణంలోకి తీసుకురావడానికి రూపొందించబడింది.సర్జన్లు, ఆపరేటింగ్ రూమ్ టీమ్‌లు, రెసిడెంట్లు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నిపుణులు , హాస్పిటల్ నాయకత్వంతో ప్రత్యక్ష ఉపయోగం మరియు నిరంతర సహకారం ద్వారా, ఏ ఐ జి హాస్పిటల్స్ అనుసంధానిత డిజిటల్ టెక్నాలజీలు క్లినికల్ ఎక్సలెన్స్, ఆపరేషనల్ సమర్థతకు ఎలా మద్దతు ఇవ్వగలవో అంచనా వేయడంలో సహాయపడుతుంది. ఈ సహకారం గురించి మాట్లాడుతూ ఏ ఐ జి హాస్పిటల్స్ డైరెక్టర్ , చీఫ్ ఆఫ్ సర్జరీ డా. జి.వి. రావు ఇలా అన్నారు. బుధ వారం రోజు సర్జరీ కేవలం ఆపరేటింగ్ రూమ్‌కే పరిమితం కాదు. ఇది ప్లానింగ్‌తో ప్రారంభమై, సమన్వయంతో కూడిన అమలు ద్వారా కొనసాగుతుంది, జాగ్రత్తగా రివ్యూ, అభ్యాసం, మెరుగుదలతో ముగియాలి. సర్జరీ ను అమలు చేయడం ద్వారా, మేము మరింత అనుసంధానిత మరియు తెలివైన సర్జికల్ ఎకోసిస్టమ్‌ను నిర్మించే దిశగా ముఖ్యమైన అడుగు వేస్తున్నాము. ఈ టెక్నాలజీ నిజమైన విలువ మా టీమ్‌లు మెరుగ్గా కమ్యూనికేట్ చేయడం, వేగంగా నేర్చుకోవడం, మరింత సమర్థవంతంగా శిక్షణ ఇవ్వడం , చివరకు మా రోగులకు మరింత ఖచ్చితమైన మరియు స్థిరమైన సంరక్షణ అందించడంలో ఉంది.ఈ సహకారం ఈ ఏ ఐ జి హాస్పిటల్స్ యొక్క విస్తృత దృష్టికోణంతో కూడా సరిపోతుంది క్లినికల్ ఎక్సలెన్స్‌ను అకడమిక్స్, పరిశోధన, డిజిటల్ ఇన్నోవేషన్ మరియు ఏ 1-ఆధారిత హెల్త్‌కేర్ పరిష్కారాలతో అనుసంధానం చేయడం. ఈ కార్యక్రమంలో భాగంగా ఏ ఐ జి హాస్పిటల్స్‌లోని పాల్గొనే వినియోగదారులు ఉపయోగ సౌలభ్యం, వర్క్‌ఫ్లో ఇంటిగ్రేషన్ , క్లినికల్ కనెక్టివిటీపై అభిప్రాయాలు అందిస్తారు. ఇవి భవిష్యత్తులో సర్జికల్ స్పెషాలిటీలు, హాస్పిటల్ సిస్టమ్‌లలో అప్లికేషన్‌లకు సహాయపడతాయి అని తెలిపారు.

# మియాపూర్‌లో ఏటీఎం చోరీకి యత్నం.. ఇద్దరు అరెస్ట్

**సీసీ కెమెరాల ఆధారంగా నిందితుల గుర్తింపు**
**ఇనుప రాడ్లతో ఏటీఎం పగులగొట్టేందుకు యత్నం.**
**నగదు దోచుకోలేక పరార్**
**మరో నిందితుడు పరారీలో.. ఒక ఇనుప రాడ్ స్వాధీనం**

**తెలుగుజ్యోతి,మియాపూర్, ఆగస్టు 12:**

మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏటీఎం చోరీకి యత్నించిన కేసును పోలీసులు ఛేదించారు. ఈ ఘటనలో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేయగా, మరో నిందితుడు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మియాపూర్ ఎక్స్‌రోడ్‌లోని కోటక్ మహీంద్రా బ్యాంక్ ఏటీఎంలో ఆగస్టు 11వ తేదీ తెల్లవారుజామున ముగ్గురు వ్యక్తులు చోరీకి యత్నించారు. సుమారు 2:30 గంటల సమయంలో ఏటీఎం కేంద్రంలోకి ప్రవేశించిన నిందితులు ఇనుప రాడ్లు, రాళ్లతో ఏటీఎం యంత్రాన్ని పగులగొట్టేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో ఏటీఎం యంత్రానికి భారీగా నష్టం వాటిల్లింది. అయితే నగదు మాత్రం దొంగిలించలేకపోయారు. బ్యాకప్ బ్యాటరీలు మాత్రం కనిపించకుండా పోయాయి. ఫిర్యాదు అందిన వెంటనే మియాపూర్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఏటీఎం వద్ద లభించిన సీసీటీవీ ఫుటేజీతో పాటు ఇతర ఆధారాలను విశ్లేషించి నిందితులను గుర్తించారు. ప్రత్యేక పోలీసు బృందాన్ని ఏర్పాటు చేసి గాలింపు చేపట్టి ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు.

**నిందితుల వివరాలు**

సంజీవ్ జాదవ్ (40) జనప్రియ, మియాపూర్ నివాసి. సెంటరింగ్ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. స్వస్థలం బీదర్ జిల్లా, కర్ణాటక.

రాపాక సూర్య ప్రకాష్ రావు (55) పీఏ నగర్, మక్తా, మియాపూర్ నివాసి. కార్మికుడిగా పనిచేస్తున్నాడు. స్వస్థలం భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా.

వడిత్య కార్తిక్ (22) ఓంకార్ బస్తీ, న్యూ కాలనీ, మియాపూర్ నివాసి. స్వస్థలం కంగ్టి మండలం, సంగారెడ్డి జిల్లా. ప్రస్తుతం పరారీలో ఉన్నాడు.

**భద్రత తక్కువగా ఉన్న ఏటీఎంలే టార్గెట్**

సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో నిందితులు ఏటీఎం చోరీలకు పథకం వేసినట్లు పోలీసులు తెలిపారు. భద్రతా ఏర్పాట్లు తక్కువగా ఉన్న ఏటీఎంలను గుర్తించి, ఒకరు బయట కాపలా ఉండగా మరో ఇద్దరు లోపలికి వెళ్లి ఇనుప రాడ్లతో ఏటీఎం యంత్రాన్ని పగులగొట్టి నగదు దోచుకునేందుకు ప్రయత్నించేవారని పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనలో ఏటీఎం యంత్రాన్ని పూర్తిగా పగులగొట్టలేకపోవడంతో నగదు చోరీ కాలేదని తెలిపారు.

**ఒక ఇనుప రాడ్ స్వాధీనం**

నిందితుల నుంచి నేరానికి ఉపయోగించిన ఒక ఇనుప రాడ్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న మరో నిందితుడి కోసం పోలీసులు గాలింపు కొనసాగిస్తున్నారు.

**బ్యాంకులు అప్రమత్తంగా ఉండాలి: సైబరాబాద్ పోలీసులు**



ఏటీఎంల భద్రత విషయంలో బ్యాంకులు, ఏటీఎం నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని సైబరాబాద్ పోలీసులు సూచించారు. ఏటీఎంలలో పనిచేసే సీసీటీవీ కెమెరాలు, తగినంత లైటింగ్, అలారం వ్యవస్థలు, అవసరమైన చోట భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేయాలని సూచించారు.సీసీటీవీ రికార్డింగులను క్రమం తప్పకుండా తనిఖీ చేసి భద్రంగా భద్రపరచాలని, ఏదైనా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు లేదా కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో 112కు డయల్ చేయాలని సూచించారు.

**పోలీసుల బృందానికి అభినందనలు**

ఈ కేసును ఛేదించడంలో ఇన్‌స్పెక్టర్ ఎన్. జయరామ్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ డి. విజయ్ నాయక్, ఎస్‌ఐ బి. నరసింహ రెడ్డితో పాటు క్రైమ్ సిబ్బంది ప్రేమ్ కుమార్, చ. యాదయ్య, డి. చంద్రశేఖర్, కీర్తి కుమార్, పూర్ణ చందర్, మల్లికార్జున్, రుషేశ్వర్, స్వప్నలు పాల్గొన్నారు. ఈ బృందం కూకట్‌పల్లి జోన్ డీసీపీ రితిరాజ్ ఖూ, అదనపు డీసీపీ ఎం. సుధర్శన్ పర్యవేక్షణలో పనిచేసింది.
సైబరాబాద్ పోలీస్ కేపీహెచ్‌బీ డివిజన్ 12.08.2026

# సీఎం రేవంత్ సభ ఏర్పాట్ల పై అధికారులు, ముఖ్య నాయకులతో సమావేశమైన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, నారాయణ్ ఖేడ్ ఎమ్మెల్యే సంజీవ రెడ్డి





ఈ నెల 15 న సంగారెడ్డి లో సిఎం రేవంత్ రెడ్డి సభ నేపథ్యం లో సంగారెడ్డి పట్టణం లోని ఐబీ గెస్ట్ హౌజ్ లో పోలీస్ అధికారులు, ముఖ్య నాయకులతో జగ్గారెడ్డి, నారాయణ్ ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి సమావేశం అయ్యారు. సీఎం సభ కు జనసమీకరణ, వాహనాల పార్కింగ్ తదితర అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ సీఎం ఐఐటీ లోని హెలిప్యాడ్ నుండి బయలుదేరి నేరుగా ఐబీ చౌరస్తా వద్దకు చేరుకుంటారని అక్కడ నూతనంగా ఏర్పాటు చేసిన మాజీ ప్రధానులు జవహర్ లాల్ నెహ్రూ, రాజీవ్ గాంధీ ల విగ్రహాలను ఆవిష్కరిస్తారు అని తెలిపారు. అనంతరం సీఎం మాట్లాడేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఉమ్మడి జిల్లా నుండి వచ్చే లబ్ధిదారులు, కాంగ్రెసు నాయకులు కార్యకర్తల వాహనాల కోసం గంజి మైదాన్, మెడికల్ కాలేజీ లో పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే లు, మంత్రుల వాహనాల ను డీఈవో కార్యాలయం లో పార్కింగ్ చేసేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఒక్క సంగారెడ్డి నియోజకవర్గం నుండి నలభై నుండి యాభై వేలమంది ని సభ కు తరలించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు జగ్గారెడ్డి తెలిపారు. అధికారులు ఇరవై వేల మంది లబ్ధిదారులను తరలించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. నారాయణ్ ఖేడ్ నుండి ఐదువేలు , ఉమ్మడి మెదక్ జిల్లాలోని ఇతర ప్రాంతాల నుండి కలుపుకుని మొత్తం లక్షమందిని సభ కు తరలించేలా ప్లాన్ చేస్తున్నట్లు జగ్గారెడ్డి, సంజీవ రెడ్డిలు తెలిపారు. ఈ కార్యక్రమం లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్, నాయకులురఘు గౌడ్, కూన సంతోష్, కిరణ్ గౌడ్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## అపోలో హాస్పిటల్స్ లాభం 610 కోట్లు

**న్యూఢిల్లీ :** అపోలో హాస్పిటల్స్ ఆశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. జూన్‌తో ముగిసిన మూడు నెలల కాలానికిగాను సంస్థ రూ.610.4 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని ఆర్జించింది. కిందటేడాది ఇదే త్రైమాసికంలో ఆర్జించిన రూ.441 కోట్ల లాభంతో పోలిస్తే 38.4 శాతం వృద్ధి కనబరిచింది. సమీక్షాకాలంలో సంస్థ కన్సాలిడేటెడ్ ఆదాయం రూ.5,842.1 కోట్ల నుంచి రూ.7,043.5 కోట్లకు చేరుకున్నట్టు బీఎస్‌ఈకి సమాచారం అందించింది. వీటిలో హెల్త్‌కేర్ సేవల నుంచి రూ.3,619 కోట్ల ఆదాయం సమకూరగా, డిజిటల్ హెల్త్, ఫార్మసీ డిస్ట్రిబ్యూషన్ నుంచి రూ.2,977 కోట్లు సమకూరాయి. అలాగే రిటైల్ హెల్త్, డయాగ్నోస్టిక్ సెగ్మెంట్ నుంచి మరో రూ.499 కోట్లు లభించాయి.

# సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పై విమర్శలు చేస్తే సహించేది లేదు, బి ఆర్ ఎస్ నేతలు.

**తెలుగు జ్యోతి న్యూస్ 12 ఆగస్టు సంగారెడ్డి ప్రతినిధి.**

సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పై కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలకు బి.ఆర్.ఎస్ నాయకులు తీవ్రంగా స్పందించారు. కాంగ్రెస్ నేతలు అతి ఉత్సాహంతో, స్థాయికి మించి మాట్లాడుతున్నారని విమర్శించారు. బుధవారం సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో, బి ఆర్ ఎస్ నాయకులు కాంగ్రెస్ నేతలకు ఘాటైన కౌంటర్ ఇచ్చారు. అభివృద్ధి అంటే గుర్తొచ్చే పేరు చింతా ప్రభాకర్ అని, సంగారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి టీ .హరీష్ రావు సహకారంతో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ విశేష కృషి చేశానని బిఆర్ఎస్ నేతలు పేర్కొన్నారు. సంగారెడ్డి పట్టణంలో సుమారు రూపాయలు 822 కోట్లతో , సదాశివపేట పట్టణంలో సుమారు రూపాయలు 264 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. అభివృద్ధి పనుల పై ఎవరికైనా సందేహాలు ఉంటే సంగారెడ్డిలో లేదా సదాశివపేటలో ఆధారాలతో బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని, కాంగ్రెస్ నేతలు కూడా చర్చకు రావాలని సవాల్ విసిరారు. వ్యక్తిగత విమర్శలు కాకుండా అభివృద్ధి అంశాలపై మాట్లాడితే తాము సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. తన ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా కరోనా సమయంలో ప్రజల మధ్య ఉంటూ, ప్రజలకు అందుబాటులో ఉన్న నాయకుడు చింతా ప్రభాకర్. మా నాయకుడిని విమర్శించే ముందు మీ స్థాయి ఏంటో తెలుసుకొని మాట్లాడండి. మేము కూడా మీకంటే ఎక్కువగా మాట్లాడగలం. కానీ వ్యక్తిగతంగా దూషించడం మా నాయకుడు మాకు నేర్పలేదు. పద్ధతిగా, గౌరవంగా మాట్లాడాలని ఆయన సూచించారు, అని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. ఎమ్మెల్యేగా ఓడిపోయిన సమయంలోను చింతా ప్రభాకర్ ప్రజలకు దూరంగా ఉండలేదని, కలెక్టర్ ఎదుట క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేసుకొని ప్రజలకు సేవలు అందించారని గుర్తు చేశారు, అభివృద్ధిపై మాట్లాడండి, మేము కూడా సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నాం అని అన్నారు. మా నాయకుడిపై వ్యక్తిగత విమర్శలు చేయడం మానుకొని, సంగారెడ్డి అభివృద్ధిపై దృష్టి పెట్టండి. మీ గత చరిత్ర, మీ పాలనపై కూడా మా దగ్గర పూర్తి సమాచారం ఉంది. అవసరమైతే ఆధారంతో మాట్లాడుతాం, విమర్శలు చేసే ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించండి అని బిఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు.తెలంగాణ ఉద్యమం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎవరు ఏ సమయంలో ఏ విధంగా మాట్లాడారు ప్రజలకు తెలుసని, ముందుగా జై తెలంగాణ నినాదం విషయంలో తమ వైఖరిని స్పష్టం చేయాలని కాంగ్రెస్ నేతలకు సూచించారు. చివరగా అధికారం ఎవరికి శాశ్వతం కాదు. పదవులు వస్తుంటాయి, పోతుంటాయి కానీ ప్రజల కోసం చేసిన అభివృద్ధి పనులు, ప్రజలతో ఉన్న అనుబంధమే శాశ్వతం, వ్యక్తిగత విమర్శలు కాకుండా అభివృద్ధిపై చర్చకు రండి. సంగారెడ్డి అభివృద్ధిపై ఎక్కడైనా ఎప్పుడైనా చర్చకు మేము సిద్ధమే అని బిఆర్ఎస్ నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అక్బర్ హుస్సేన్, కాసిని శ్రీకాంత్, ఎస్.కె రషీద్, శ్రీధర్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, లతీఫ్, జాఫర్, అజ్జు, మజీద్, విష్ణు, నజీమ్, కలీం పటేల్, సమద్, జమీల్, వహాబ్, వాజిద్, చింటూ, శ్రావణ్ రెడ్డి, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.







# జీడిమెట్లలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

**సైబర్ నేరాలపై అప్రమత్తతే ఆయుధం..**
**జీడిమెట్ల పోలీసుల అవగాహన కార్యక్రమం**
**ప్రజల భద్రతే లక్ష్యం.. సైబర్ మోసాలపై**
**జీడిమెట్ల పోలీసుల చైతన్య కార్యక్రమం**
**సైబర్ నేరాలకు చెక్ పెట్టే దిశగా.. జీడిమెట్ల**
**పోలీసుల వినూత్న అవగాహన**
**ప్రజలతో మమేకమై.. సైబర్ మోసాలపై**
**అవగాహన కల్పిస్తున్న జీడిమెట్ల పోలీసులు**
**సైబర్ మోసాలపై సమరశంఖం.. జీడిమెట్ల**
**పోలీసుల అవగాహనకు అభినందనలు**

తెలుగు జ్యోతి న్యూస్ జీడిమెట్ల: ఆగస్టు 12






హైదరాబాద్: “సురక్షా కా తిరంగా” అవగాహన కార్యక్రమంలో భాగంగా జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని టీఎస్ఐసీ కాలనీలో ఉన్న ఈక్యూఐసీ కంపెనీలో బుధవారం సైబర్ కమ్యూనిటీ అవేర్‌నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి జీడిమెట్ల పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ రవి కుమార్ నాయకత్వం వహించారు.
ఈ సందర్భంగా ఎస్‌హెచ్‌ఓ రవి కుమార్ కంపెనీ ఉద్యోగులతో మాట్లాడి సైబర్ మోసాలు, ఆన్‌లైన్ ఆర్థిక మోసాలు, సోషల్ మీడియా ద్వారా జరిగే నేరాలపై అవగాహన కల్పించారు. ఆన్‌లైన్ లావాదేవీల సమయంలో అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులకు ఓటీపీ, పిన్, పాస్‌వర్డ్, బ్యాంక్ ఖాతా వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వెల్లడించవద్దని సూచించారు.ఆన్‌లైన్ ఆర్థిక మోసానికి గురైన వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని తెలిపారు. సైబర్ నేరాల ఫిర్యాదుల పరిష్కారానికి అందుబాటులో ఉన్న మనీ రిస్టోరేషన్ మాడ్యూల్ ( ఎం ఆర్ ఎం ), గ్రీవెన్స్ రిడ్రెస్సల్ మాడ్యూల్ ( జి ఆర్ ఎం ) గురించి కూడా ఉద్యోగులకు వివరించారు. సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగిం చాలని, ఆకర్షణీయమైన ఆఫర్లు, అనుమానాస్పద లింకులు, నకిలీ వ్యక్తిత్వాలతో చేసే మోసాలు, ఇతర సైబర్ ఉచ్చులకు బలికావద్దని పోలీసులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డీఐ ధనుంజయ, ఎస్ఐ ప్రేమ్ సాగర్, పీసీ నరేష్, పీసీ సుబ్బారెడ్డి, డబ్ల్యూపీసీ నాజియా పాల్గొన్నారు. ఉద్యోగులు కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని సైబర్ నేరాల నివారణపై అవగాహన పొందారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీ కనకదుర్గమ్మ మహంకాళి అమ్మవారికి మహా నైవేద్యం








**బిహైదరాబాద్ కలెక్టరేట్‌లో వైభవంగా బోనాల వేడుకలు.. పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల**
**బిహైదరాబాద్ జిల్లా ఎంప్లాయిస్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ ఆధ్వర్యంలో ఘన ఏర్పాట్లు**
**బిపెద్ద సంఖ్యలో పాల్గొన్న అధికారులు, ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు.. అనంతరం అన్న ప్రసాద కార్యక్రమం**

హైదరాబాద్ ఆగస్టు 12 (తెలుగు జ్యోతి ప్రతినిధి)



లకిడీకాపూల్‌లోని కలెక్టరేట్ కాంప్లెక్స్‌లో కొలువుదీరిన శ్రీశ్రీశ్రీ కనకదుర్గమ్మ మహంకాళి అమ్మవారి సన్నిధిలో మహా నైవేద్యం కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా నిర్వహించారు. హైదరాబాద్ జిల్లా ఎంప్లాయిస్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ డాక్టర్ ప్రియాంక అల స్వయంగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మహా నైవేద్యం సమర్పించారు.ఆషాఢ మాస బోనాల పర్వదినాలను పురస్కరించుకుని కలెక్టరేట్ ప్రాంగణంలోని అమ్మవారి ఆలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి అధికారులు, ఉద్యోగులు, వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజర య్యారు. సంప్రదాయబద్ధంగా అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించి, ప్రత్యేక పూజలునిర్వహించారు. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. అమ్మవారి కృపతో జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలిఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల మాట్లాడుతూ.. శ్రీ కనకదుర్గమ్మ మహంకాళి అమ్మవారి ఆశీస్సులతో హైదరాబాద్ జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రంసుభిక్షం గాఉండాలని, ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం కలగాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.కలెక్టరేట్‌లో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు సమష్టిగా భక్తిశ్రద్ధలతో బోనాల కార్యక్రమాన్ని నిర్వహిం చడం అభినందనీయమని పేర్కొన్నారు. ఉద్యోగులందరూ ఐకమత్యంతో ఇటువంటి ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం ద్వారా సంప్రదా యాలను కాపాడుకోవడంతో పాటు పరస్పర సోదరభా వాన్ని మరింత బలోపేతం చేసుకోవచ్చని తెలిపారు. హైదరాబాద్ జిల్లా ఎంప్లాయిస్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ ఆధ్వర్యంలో మహా నైవేద్యానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయాన్ని పూలతో అలంకరించడంతో పాటు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేశారు. అధికారులు, ఉద్యోగులు కుటుంబ సమేతంగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.తెలంగాణ తహసీల్దార్ల సంఘం, ట్రెజరీ అండ్ అకౌంట్స్ విభాగానికి చెందిన ట్రెజా యూనియన్, పాత వీఆర్వోల సంఘం, క్లాస్–4 ఉద్యోగుల సంఘం తదితర ఉద్యోగ సంఘాల ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు. రెవెన్యూ శాఖకు చెందిన వివిధ స్థాయిల అధికారులు, సిబ్బంది కూడా పెద్ద సంఖ్యలో హాజరై మహా నైవేద్య కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఉన్నతాధికారుల హాజరుకార్యక్ర మంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కదిరవన్ పళని, జిల్లా రెవెన్యూ అధికారి డాక్టర్ కె. నారాయణ, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) జి. జితేందర్ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలనా అధికారి జి. వెంకట్రామ్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.అలాగే హైదరాబాద్ జిల్లా పరిధిలోని డిప్యూటీ కలెక్టర్లు, ఆర్డీఓలు, తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, రెవెన్యూ శాఖకు చెందిన ఉద్యోగులు, కలెక్టరేట్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మహా నైవేద్యం సమర్పించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. యూనియన్ కార్యవర్గం ప్రత్యేక చొరవమహా నైవేద్య కార్యక్రమం విజయవంతం కావడంలో హైదరాబాద్ జిల్లా ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు కీలకంగా వ్యవహరించారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎ. రమేష్, జాయింట్ సెక్రటరీ బాల తులసీరామ్, ట్రెజరర్ కె. శివకుమార్, ఆర్గనైజర్ దశరథ్‌తో పాటు కార్యవర్గ సభ్యులు ,కమిటీ సభ్యులు రాకేష్, బాలకిషోర్, రుమలత్, విజయ్ కుమార్, ఎస్. దీపిక, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.మహా నైవేద్యం.. అనంతరం అన్నప్రసాద వితరణఅమ్మవారికి సమర్పించిన మహా నైవేద్యం కార్యక్రమం అనంతరం మధ్యాహ్నం 1.30 గంటలకు అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్ద సంఖ్యలో హాజరైన అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అమ్మవారికి సమర్పించిన మహా నైవేద్యాన్ని భక్తిశ్రద్ధలతో స్వీకరించిన అనంతరం అందరూ అన్నప్రసాదాన్ని తీసుకుని అమ్మవారి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన పలువురు ఉద్యోగులు మాట్లాడుతూ.. కలెక్టరేట్ ప్రాంగణంలోని అమ్మవారి ఆలయంలో ప్రతి ఏడాది భక్తిశ్రద్ధలతో బోనాలు, మహా నైవేద్య కార్యక్రమం చక్కగా నిర్వహించిన హైదరాబాద్ జిల్లా ఎంప్లాయిస్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణకుఅభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఈ మహానైవేద్య కార్యక్రమంఆనవాయితీగాకొనసాగుతోందని తెలిపారు. ఉద్యోగులందరూ ఒకే కుటుంబంలా కలిసి ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. సంప్రదాయాలు, ఆధ్యాత్మికతకు ప్రతీకగా బోనాలుతెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల్లో బోనాల పండుగకు ప్రత్యేక స్థానం ఉందని నిర్వాహకులు రామకృష్ణ పేర్కొన్నారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించడంద్వారాప్రజలంతాసుఖశాంతులతో,ఆయురా రోగ్యాలతో ఉండాలని కోరుకోవడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.కలెక్టరేట్‌లో పనిచేసే వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు సమష్టిగా పాల్గొనడంతో కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో సాగింది.అమ్మవారిఆలయంభక్తులతోకిక్కిరిసిపోయింది. పూజల అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించుకుని, ప్రసాదాలు స్వీకరించారు.ప్రజల సంక్షేమమే ఆకాంక్షఅమ్మవారి కృపాకటాక్షాలతో హైదరాబాద్ జిల్లా ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం, ఆయురారోగ్యాలు కలగాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అధికారులు, ఉద్యోగులు, రామకృష్ణ ఆకాంక్షించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజల జీవితాల్లో ఆనందం, అభివృద్ధి వెల్లివిరియాలని అమ్మవారిని ప్రార్థించారు.మొత్తంగా హైదరాబాద్ కలెక్టరేట్‌లో జరిగిన శ్రీ కనకదుర్గమ్మ మహంకాళి అమ్మవారి మహా నైవేద్య కార్యక్రమం భక్తి,సంప్రదాయం, ఉద్యోగుల సమష్టి భాగస్వామ్యానికి ప్రతీకగా నిలిచింది. వైభవంగా నిర్వహించిన పూజలు, మహా నైవేద్యం, అనంతరం జరిగిన అన్నప్రసాద వితరణతో కార్యక్రమం ఆధ్యాత్మికశోభనుసంతరించుకుంది.ఈసందర్భంగానిర్వాప ాకులు హైదరాబాద జిల్లా ఎంప్లాయిస్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ మహా నైవేద్య కార్యక్రమం అత్యంత వైభవితంగా జరపటానికి హాల్ డిపార్ట్మెంట్స్ ఆల్ యూనియన్ సంఘాలకు కృతజ్ఞతలు తెలిపారు

## తిరంగా ర్యాలీని విజయవంతం చేయాలి



తెలుగు జ్యోతి న్యూస్ కుత్బుల్లాపూర్ : ఆగస్టు 12

కుత్బుల్లాపూర్: భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం) మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో నిర్వహించనున్న తిరంగా ర్యాలీని విజయవంతం చేయాలని బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువతకు పిలుపునిచ్చారు.ఐడీపీఎల్ ఎక్స్ రోడ్ నుంచి కుత్బుల్లాపూర్ మున్సిపల్ సర్కిల్ కార్యాలయం వరకు నిర్వహించనున్న ఈ ర్యాలీలో ఎంపీ ఈటల రాజేందర్, బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు గిరివర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, యువత, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నట్లు తెలిపారు.దేశభక్తి, జాతీయ ఐక్యతను చాటేలా ర్యాలీని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని నాయకులు పేర్కొన్నారు. సుమారు 500 మంది పాల్గొనేలా కార్యక్రమాన్ని నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు.ర్యాలీలో పాల్గొనే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ పాటించాలని, ట్రాఫిక్ నిబంధనలు, పోలీసుల సూచనలు, ప్రభుత్వ నిబంధనలను పూర్తిగా పాటిస్తూ కార్యక్రమాన్ని శాంతియుతంగా విజయవంతం చేయాలని కోరారు.ఈ సందర్భంగా వేముల రమేష్, పులి బలరాం, మణి, రావుల పృథ్వీ, నాగదీప్ గౌడ్, విజయ్, నల్ల జై శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. “దేశభక్తి చాటుదాం.. తిరంగాను గౌరవిద్దాం.. తిరంగా ర్యాలీని విజయవంతం చేద్దాం” అని వారు పిలుపునిచ్చారు.

## బిఆర్‌పీఐ (అథ్వాలే) తెలంగాణ అడ్‌హాక్ కమిటీ ఏర్పాటు



**బిరాష్ట్రవ్యాప్తంగా పార్టీ బలోపేతానికి కార్యాచరణ.. సామాజిక న్యాయం, బలహీన వర్గాల సాధికారతే లక్ష్యం**

హైదరాబాద్, ఆగస్టు 12,( తెలుగు జ్యోతి ప్రతినిధి)

రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అథ్వాలే) జాతీయ అధ్యక్షుడు రాందాస్ అథవాలే ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని అంబేద్కర్ భవన్‌లో ఆర్‌పీఐ (ఏ) జాతీయ బాడీ సమావేశం నిర్వహించారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు రానున్న ఎన్నికల్లో ఆర్‌పీఐ (ఏ) అభ్యర్థులు తప్పనిసరిగా పోటీచేయాలనిసమావేశంలోనిర్ణయించినట్లు పార్టీ నాయకులు తెలిపారు.ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్రం నుంచి కోర్ కమిటీ మెంబర్స్ రోజారాణి, కొంపల్లి ప్రభుదాస్, బైగల నాగేశ్వరరావుతో పాటు దక్షిణ భారతదేశానికి సంబంధించిన నాయకులు ఐరన్ శ్రవణ్ కుమార్, తెలంగాణ వైస్ ప్రెసిడెంట్ శివరాజ్, జనరల్ సెక్రటరీ రత్న ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.ప్రతి గ్రామంలో ఆర్‌పీఐ జెండా ఎగరాలి జాతీయ బాడీ సమావేశం అనంతరం మరుసటి రోజు రాందాస్ అథవాలేను ఆయన నివాసంలో పార్టీ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ మాజీ అధ్యక్షుడు పతుల రవికుమార్‌ను దక్షిణ భారతదేశ స్థాయిలో పార్టీ బాధ్యతల్లోకి తీసుకునే అంశంపై జాతీయ అధ్యక్షుడు స్పష్టత ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.ప్రస్తుతం కోర్ కమిటీ ఆధ్వర్యంలో పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా జిల్లా కమిటీలు, మండల కమిటీలు ఏర్పాటు చేయడంతో పాటు విస్తృతంగా సభ్యత్వ నమోదు చేపట్టాలని నిర్ణయించారు. ప్రతి గ్రామంలో ఆర్‌పీఐ (ఏ) పార్టీ కమిటీని ఏర్పాటు చేసి పార్టీ జెండాను ఎగురవేయాలని కోర్ కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు.తెలంగాణ మహిళా విభాగం ఇన్‌చార్జి రోజారాణి రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అథ్వాలే) . మహిళలను పెద్ద సంఖ్యలో పార్టీలోకితీసుకురావడంతో పాటు గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు మహిళా విభాగాన్ని పటిష్టం చేసేందుకు కృషి చేస్తానని రోజారాణి తెలిపారు.పార్టీ సిద్ధాంతాలు, అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు తెలంగాణలో ఆర్‌పీఐ (ఏ)ను బలమైన రాజకీయ శక్తిగా తీర్చిదిద్దేందుకు నాయకులు, కార్యకర్తలతో కలిసి పనిచేస్తానని ఆమె పేర్కొన్నారు.

## బాబు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన - రంజిత్ రెడ్డి

నర్సంపేట నెక్కొండ, తెలుగు జ్యోతి ప్రతినిధి:



నెక్కొండ పట్టణ కేంద్రంలో నందమూరి నగర్ కు చెందిన ఈదునూరి బాబు చనిపోగా వారి మృ తదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి మరియు మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లావుడియా తిరుమల్ చౌహాన్ నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ పట్టణ అధ్యక్షులు సాయి కృష్ణ పాల్గొని వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించినారు ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షులు రాచకొండ రఘు పి. ఎ. సి .ఎస్ చైర్మన్ కమిటీ సభ్యులు కొల్లి సుబ్బారెడ్డి మార్కెట్ మెంబర్ రావుల మైపాల్ రెడ్డి . కోర్టు ఎ జి పి బండి శివకుమార్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగం ప్రశాంత్ ఈదునూరి ప్రభాకర్ వనం యా కాంతం ఈదునూరు శివాజీ మోతె విక్కి తదితరులు పాల్గొన్నారు

# చొప్పకట్లపాలెం ప్రైమరీ స్కూల్ కి నిరంతర సహకారం అందిస్తున్న ఏడునూతల కుటుంబం...





**చొప్పకట్లపాలెం ప్రైమరీ స్కూల్లో దివంగత తోలేటి పార్వతి మూడో వర్ధంతి కార్యక్రమం...**

**ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా: విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య, ఉప సర్పంచ్ పల్లా కొండలరావు...**

బోనకల్ ఖమ్మం జిల్లా ఆగస్టు 12
తెలుగు జ్యోతి ప్రతినిధి:

చొప్పకట్లపాలెంప్రభుత్వ విద్య మాత్రమే అందుబాటులో ఉన్నప్పుడే సమాజంలో ఉత్సాహవంతులైన, సమర్థులైన ఉత్తమ పౌరులు తయారవుతారని చొప్పకట్లపాలెం పాఠశాల కార్యక్రమంలో పాల్గొన్న పలువురు నాయకులు, అధికారులు స్పష్టం చేశారు.ప్రభుత్వం మనస్ఫూర్తిగా తలుచుకుంటే ఒక్క రోజులోనే ప్రైవేట్ విద్యను రద్దు చేసి, ఉచిత ప్రభుత్వ విద్యను పూర్తిస్థాయిలో బలోపేతం చేయవచ్చని వారు తమ గాఢమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. స్థానిక చొప్పకట్లపాలెం ప్రైమరీ స్కూల్లో దివంగత తోలేటి పార్వతి మూడో వర్ధంతి కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ అధ్యక్షతన ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.?ఈ సందర్భంగా

**ఎంఈఓతో పాటు గ్రామ ఉపసర్పంచ్ పల్ల కొండలరావు మాట్లాడుతూ...**

చొప్పకట్లపాలెం గ్రామంలో స్థానిక పాలకవర్గం, ఉపాధ్యాయుల పట్టుదల, కష్టపడే తత్వంతో కూడిన ఉమ్మడి కృషి వల్లే ఈ రోజు పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని కొనియాడారు.మన ప్రభుత్వ పాఠశాల సర్వాంగ సుందరంగా అభివృద్ధి చెందడానికి గ్రామ పంచాయతీ తరపున ఎల్లప్పుడూ పూర్తి సహకారం, తోడ్పాటు అందిస్తామని ఉపసర్పంచ్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

**ఏడునూతల కుటుంబం నిరంతర సేవలు అభినందనీయం:**

పాఠశాల ప్రగతికి ఏడునూతల బుచ్చి రామారావు కుమారులు ఏడునూతల రామ కోటేశ్వరావు, కుమార్తె దివంగత పార్వతి మరియు వారి కుటుంబ సభ్యులు అందిస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని సభ ఏకగ్రీవంగా కొనియాడింది. పార్వతి మూడో వర్ధంతిని పురస్కరించుకుని, వారి జ్ఞాపకార్థం పాఠశాల భద్రతకు అవసరమైన ఒక ఇనుప బీరువాను, అలాగే విద్యార్థుల చదువుకు కావలసిన విద్యా సామగ్రి, స్టేషనరీ వస్తువులను వారి కుటుంబ సభ్యులు ఉచితంగా విరాళంగా అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు.

**మొక్కల పెంపకం ప్రముఖులకు ఘన సన్మానం:**

కార్యక్రమంలో భాగంగా మొదటగా పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు, నాయకులు కలిసి పర్యావరణ పరిరక్షణను కాంక్షిస్తూ మొక్కను నాటారు. అనంతరం చొప్పకట్లపాలెం గ్రామ పంచాయతీ తరపున విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య ని, తోలేటి సూర్యనారాయణ ని వారి కుమార్తె ఉషా కిరణ్, మరియు అల్లుడు శంకర్ ని దుశ్శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ విద్యా సంబరంలో 3వ వార్డు సభ్యులు, 5వ వార్డు సభ్యులు,7వ వార్డు సభ్యులతో పాటు గ్రామ విద్యాభిమానులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మియాపూర్ లో తొట్టెల ఊరేగింపు కార్యక్రమం పాల్గొన్న ప్రముఖులు..

తెలుగుజ్యోతి,శేరిలింగంపల్లి ఆగస్టు 12:

మియాపూర్ విలేజ్ లో ప్రముఖ సంఘ సేవకులు, వ్యాపార వేత్త రాచమల్ల ఓం ప్రకాష్ గౌడ్ కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు బోనాలు, పలహారం బండి ఊరేగింపు మహోత్సవాల కార్యక్రమం లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర నాయకులు మొవ్వ సత్యనారాయణ, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డి ఎస్ ఆర్ కె ప్రసాద్ .మియాపూర్‌కు చెందిన ప్రముఖులు రాచమల్ల ఓంప్రకాష్ గౌడ్ , వారి కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు రాష్ట్ర నాయకులు మొవ్వ సత్యనారాయణ, ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లయన్ డి.ఎస్.ఆర్.కె ప్రసాద్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది అనంతరం అమ్మవారు ఆశీస్సులు తీసుకున్నారు. వీరిని రాచమల్ల కుటుంబసభ్యులు సగౌరవంగా ఆహ్వానించి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు భాష, రవి, సురేందర్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, వెంకట్రావు, శ్రీను చౌదరి, ఎం ఆర్ కె చౌదరి, దోప్పలపూడి వినోద్ చౌదరి, శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, వెంకట వరుణ్ కుమార్, తులసి, పవన్, బాలు, చిన్న, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), పవన్, అభిజిత్, రాము తదితర నాయకులు పాల్గొన్నారు.



# రేషన్‌లో బాధితులు.. ఇదెక్కడి బాధ?

**చౌక ధరల దుకాణంలో ఇతర సరుకులు కొనాలనే నిబంధన ఉందా..**
**అమీన్‌పూర్‌లో రేషన్ డీలర్ల దాష్టీకమా..**
**సరుకులు వద్దంటే "రేషన్ లేదు" అంటూ వెనక్కి పంపిస్తున్నారనే ఆరోపణలు**
**ఫిర్యాదు చేస్తే రేషన్ కార్డు కట్ చేయిస్తామంటూ బెదిరింపులా..**
**చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు..**
**గగ్గోలు పెడుతున్న పేదలు**

బీరంగూడ, ఆగస్టు 12: తెలుగు జ్యోతి ఱ
రిపోర్టర్ మన్నే ప్రసాద్

పేదల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యం విషయంలో బీరంగూడ రేషన్ షాప్ నెం.12పై తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. రేషన్ బియ్యం పొందాలంటే అదనంగా ఇతర సరుకులు కూడా కొనుగోలు చేయాలని ఒత్తిడి చేస్తున్నారని, సరుకులు వద్దని కేవలం బియ్యం మాత్రమే కావాలని కోరితే "రేషన్ లేదు" అంటూ లబ్ధిదారులను వెనక్కి పంపిస్తున్నారనే ఆరోపణలు స్థానికంగా కలకలం రేపుతున్నాయి. ఇంతటితో ఆగకుండా.. ఈ వ్యవహారంపై ఎవరైనా ఫిర్యాదు చేస్తే "రేషన్ కార్డు కట్ చేయిస్తా" అంటూ బెదిరిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తుండటంతో పేదల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

**"బియ్యం మాత్రమే కావాలి" అంటే రేషన్ లేదట!**

లబ్ధిదారుల వాదనల ప్రకారం.. రేషన్ షాపుకు వెళ్లి "మాకు ఇతర సరుకులు వద్దు.. బియ్యం మాత్రమే ఇవ్వండి" అని అడిగితే, బియ్యం ఇవ్వకుండా రేషన్ లేదంటూ వెనక్కి పంపిస్తున్నారని ఆరోపిస్తున్నారు. రేషన్ బియ్యం తీసుకోవడానికి సబ్బులు, టీ పొడి, వాషింగ్ పౌడర్ తదితర సరుకులు ఎందుకు కొనాలని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఒకవేళ షాపులో బియ్యం నిల్వ ఉన్నప్పటికీ, ఇతర సరుకులు కొనడానికి నిరాకరించిన కారణంగా బియ్యం ఇవ్వకపోతే.. ఇది ఎలాంటి నిబంధన? అని లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు.

**రూ.500 సరుకులు తీసుకుంటేనే బియ్యమా..?**

రేషన్ షాప్‌పై వస్తున్న ప్రధాన ఆరోపణల్లో ఒకటి.. రూ.500 వరకు విలువ చేసే ఇతర సరుకులు తీసుకుంటేనే రేషన్ బియ్యం ఇస్తున్నారనే ఆరోపణ. షాపులో సబ్బులు, టీ పొడి, వాషింగ్ పౌడర్, క్లీనింగ్ ఉత్పత్తులు, ఆయిల్ తదితర సరుకులు కనిపిస్తున్నట్లు ఫొటోలు ఉన్నాయి.ఈ సరుకులను లబ్ధిదారులు స్వచ్ఛందంగా కొనుగోలు చేస్తున్నారా లేక రేషన్ బియ్యం కోసం వచ్చిన వారిపై తప్పనిసరిగా కొనుగోలు చేయాలంటూ ఒత్తిడి చేస్తున్నారా అన్నది అధికారుల విచారణలో తేలాల్సి ఉంది.

**ఫిర్యాదు చేస్తే రేషన్ కార్డు కట్ చేస్తారా..?**

ఈ వ్యవహారంలో మరో తీవ్రమైన ఆరోపణ లబ్ధిదారులను కలవరపెడుతోంది.రేషన్ షాపులో జరుగుతున్న వ్యవహారంపై ఫిర్యాదు చేస్తే "మీ రేషన్ కార్డు కట్ చేయిస్తాం" అంటూ కొందరిని బెదిరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.ఈ ఆరోపణల్లో వాస్తవం ఉంటే.. ప్రభుత్వ సంక్షేమ పథకంపై ఆధారపడుతున్న పేదలను భయపెట్టి ఫిర్యాదులు చేయకుండా అడ్డుకోవడం తీవ్రమైన విషయమని స్థానికులు అంటున్నారు."మాకు రావాల్సిన రేషన్ అడిగితే తప్పా ప్రశ్నిస్తే కార్డు కట్ చేస్తామని బెదిరించడం ఏమిటి" అంటూ బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని సమాచారం. చౌక ధరల దుకాణంలో ఇతర సరుకులు కొనాల్సిందేనా

**ఇప్పుడు ప్రధానంగా వినిపిస్తున్న ప్రశ్న ఇదే.**

రేషన్ బియ్యం పొందేందుకు సబ్బులు, టీ పొడి, వాషింగ్ పౌడర్ వంటి ఇతర సరుకులు తప్పనిసరిగా కొనుగోలు

**చేయాలనే నిబంధన ఉందా?**

ఉంటే ఆ నిబంధన ఏమిటో అధికారులు ప్రజలకు వెల్లడించాలి. లేకపోతే బియ్యం కోసం వచ్చే లబ్ధిదారులపై అలాంటి ఒత్తిడి ఎందుకు వస్తోందో విచారణ చేయాలి.

"బియ్యం కావాలంటే సబ్బు కొనాలి.. బియ్యం కావాలంటే టీ కొనాలి.. కొనకపోతే రేషన్ లేదు" అనే పరిస్థితి నిజంగా ఉంటే.. పేదల కోసం ఉద్దేశించిన రేషన్ వ్యవస్థ ఎటువైపు వెళ్తోందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

బోర్డుపై నిబంధనలు.. క్షేత్రస్థాయిలో ఆరోపణలు

రేషన్ షాప్ వద్ద ప్రభుత్వం నిర్దేశించిన రేట్లు, సరుకుల వివరాలతో బోర్డు ఉన్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో మాత్రం వేరే పరిస్థితి ఉందని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు.

బోర్డుపై ఒకటి.. షాపులో జరుగుతున్నది మరొకటా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

అధికారులు షాపులోని స్టాక్ రిజిస్టర్లు, ఈ-పోస్ లావాదేవీలు, బియ్యం నిల్వలు, పంపిణీ వివరాలు, రశీదులు, ఇతర సరుకుల కొనుగోలు--విక్రయాలకు సంబంధించిన రికార్డులను పరిశీలిస్తే అసలు వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

**పేదల గగ్గోలు.. "మా పరిస్థితి ఏమిటి?"**

రేషన్ షాపులపై ఆధారపడే కుటుంబాల్లో రోజువారీ కూలీలు, వృద్ధులు, మహిళలు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు అధికంగా ఉంటాయి.అలాంటి కుటుంబా లకు ప్రభుత్వం అందించే రేషన్ బియ్యం ఎంతో కీలకం."మా దగ్గర అంత డబ్బు ఉండదు. బియ్యం కోసం వస్తున్నాం. అవసరం లేని సరుకులు ఎందుకు కొనాలి?" అంటూ పలువురు లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.రూ.500 వరకు అదనపు సరుకులు కొనాల్సి వస్తే నెలవారీ కుటుంబ ఖర్చులపై తీవ్ర ప్రభావం పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**"ఫిర్యాదు చేస్తే కార్డు కట్".. భయంతో నోరు మెదపలేని పరిస్థితా**

రేషన్ షాపులో జరుగుతున్న వ్యవహారంపై ఫిర్యాదు చేయడానికి కూడా పేదలు భయపడుతున్నారనే ఆరోపణలు ఇప్పుడు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. తమకు జరుగుతున్న అన్యాయాన్ని అధికారులకు చెబితే రేషన్ కార్డు పోతుందేమోనన్న భయంతో కొందరు మౌనం వహిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు.ఒకవేళ ఈ ఆరోపణలు నిజమైతే.. ఫిర్యాదు చేసే లబ్ధిదారులపై ఎలాంటి ప్రతీకార చర్యలకు తావులేకుండా అధికారులు ప్రత్యేకంగా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.

**చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు..?**

రేషన్ షాపులపై పర్యవేక్షణ చేయాల్సిన సంబంధిత అధికారులు ఈ ఆరోపణలపై వెంటనే స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.కేవలం రికార్డులు పరిశీలించడం కాకుండా ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, లబ్ధిదారులను నేరుగా విచారించి, షాపులోని సరుకులు, స్టాక్, ఈ-పోస్ లావాదేవీలను పరిశీలించాలని డిమాండ్ చేస్తున్నారు. ఫిర్యాదులు వస్తున్నా చర్యలు లేకపోతే డీలర్లకు మరింత ధైర్యం వస్తుందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**డీలర్ వివరణ ఏమిటి?**

రేషన్ షాప్ నెం.12 డీలర్ పి . సంతోషి కుమారిపై లబ్ధిదారులు చేస్తున్న ఆరోపణలపై ఆమె వివరణ కూడా తెలుసుకోవాల్సి ఉంది. ఇతర సరుకులు ఎందుకు విక్రయిస్తున్నారు? అవి తప్పనిసరి కొనుగోళ్లా? బియ్యం మాత్రమే కోరుకున్న వారికి బియ్యం ఎందుకు ఇవ్వలేదనే ఆరోపణలు నిజమా? ఫిర్యాదు చేస్తే రేషన్ కార్డు కట్ చేస్తామని బెదిరించారనే ఆరోపణల్లో వాస్తవం ఉందా? అన్న అంశాలపై ఆమె వివరణ ఇవ్వాల్సి ఉంది.

ఆమె వివరణతో పాటు అధికారుల విచారణ నివేదిక వెలువడితేనే ఆరోపణల్లో వాస్తవం ఎంత ఉందో స్పష్టమవుతుంది.







**అధికారులు తేల్చాల్సిన ప్రశ్నలు ఇవే..**


బియ్యం మాత్రమే కోరుకున్న లబ్ధిదారులకు బియ్యం ఇవ్వకుండా వెనక్కి పంపించారాఇతర సరుకులు కొనాలని బలవంతం చేశారారూ.500 వరకు సరుకులు తీసుకోవాలని ఒత్తిడి చేశారాఫిర్యాదు చేస్తే రేషన్ కార్డు కట్ చేస్తామని బెదిరించారాషాపులోని ఇతర సరుకుల విక్రయాలకు సంబంధించి సరైన రికార్డులు ఉన్నాయా?

ఈ-పోస్ లావాదేవీలు, స్టాక్ రిజిస్టర్లలో అన్నీ సక్రమంగానే ఉన్నాయా ఈ ప్రశ్నలన్నింటికీ సంబంధిత పౌరసరఫరాల శాఖ అధికారులు సమగ్ర విచారణ ద్వారా సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.

**పేదల రేషన్.. వ్యాపారానికి మార్గమా?**

ప్రభుత్వం పేదల కోసం అందించే రేషన్ బియ్యం విషయంలో ఇతర సరుకులు తప్పనిసరిగా కొనుగోలు చేయాల్సి వస్తోందనే ఆరోపణలు నిజమైతే, అది అత్యంత తీవ్రమైన అంశంగా మారుతుంది.అదే సమయంలో ఫిర్యాదు చేస్తే రేషన్ కార్డు కట్ చేస్తామని బెదిరిస్తున్నారనే ఆరోపణలు కూడా నిజమైతే, పేదల హక్కులను కాపాడాల్సిన అధికారులు మరింత కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది."మాకు రావాల్సిన బియ్యం మాకివ్వండి.. అవసరం లేని సరుకులు మాపై రుద్దొద్దు"బీరంగూడ రేషన్ షాప్ నెం.12పై వస్తున్న ఆరోపణలపై అధికారులు తక్షణమే స్పందించి పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి నిజానిజాలను బయటపెట్టాలని లబ్ధిదారులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.పేదల రేషన్‌పై పెత్తనం వద్దు.. రేషన్ వ్యవస్థలో పారదర్శకత కావాలి.. ఫిర్యాదు చేసే లబ్ధిదారులకు రక్షణ కల్పించాలి అని వారు కోరుతున్నారు.



Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223

తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం జాతీయ దినపత్రిక


# తాళ్లగూడలో సొంత నిధులతో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేసిన కొత్తూరు మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి

**షాద్‌నగర్ ప్రతినిధి, ఆగస్టు 12 (తెలుగు జ్యోతి):**

నందిగామ మండలం తాళ్లగూడ గ్రామంలో ఐమాక్స్ లైట్ల మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి అన్నారు. తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన ఐమాక్స్ లైట్లను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా పిన్నింటి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రాత్రివేళ రైతులు, కార్మికులు, వ్యాపారులు, ఉద్యోగులు ఇళ్లకు వెళ్లే సమయంలో, అత్యవసర పనుల కోసం బయటకు వచ్చే ప్రజలకు ఐమాక్స్ లైటింగ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి తన వంతు సహకారం ఎప్పటికీ కొనసాగిస్తానని పేర్కొన్నారు. ఐమాక్స్ లైట్లు కేవలం వెలుగునివ్వడమే కాకుండా రాత్రివేళ ప్రజలకు భద్రతకు ప్రతీకగా నిలుస్తాయని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. తాళ్లగూడలో లైట్ల ఏర్పాటు పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ మాజీ ఎంపీపీ మధుసూదన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాళ్లగూడ సర్పంచ్ గోవింద్ గౌడ్, మల్లాపూర్ సర్పంచ్ చిట్టేడి



నరసింహారెడ్డి, మల్లాపూర్ తండా సర్పంచ్ మీనాక్షి దశరథ్ నాయక్, మాజీ సర్పంచులు కాట్నా రాజు, రవి నాయక్, ఉపసర్పంచ్ లక్ష్మయ్య, రాములు గౌడ్, వార్డు సభ్యులు ప్రవీణ్ గౌడ్, శ్రీశైలం, పవన్, అనూష, విక్రాంత్, పరిచారి, నాగేష్, రాణి, బి. సత్తయ్య, ఏ. యాదయ్య, రాజేందర్, మల్లేష్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, యాదయ్య, నరసింహ, రవి, కుమార్, ప్రవీణ్, శ్రీకాంత్, వెంకటేష్ గౌడ్, జయేందర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, పాపిరెడ్డి, రాజేష్, చిర్ర రాజు, లింగం గౌడ్, రాజు గౌడ్, బోకుల రాజు తదితరులు పాల్గొన్నారు.



## పుస్తకం మనిషికి ఉత్తమ స్నేహితుడు: జాతీయ గ్రంథాలయ దినోత్సవంలో ప్రిన్సిపాల్ నళిని శ్రీ...





స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా ఎస్.ఆర్. రంగనాథన్ జయంతిడ జాతీయ గ్రంథాలయ దినోత్సవం...

**బోనకల్ ఖమ్మం జిల్లా ఆగస్టు 12 తెలుగు జ్యోతి ప్రతినిధి:**

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో 'జాతీయ గ్రంథాలయ దినోత్సవం' మరియు భారతీయ గ్రంథాలయ పితామహుడు డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథన్ 134వ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు.?ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ లింగంనేని నళిని శ్రీ అధ్యక్షత వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.."గ్రంథాలయం అనేది కేవలం పుస్తకాలను భద్రపరిచే ప్రదేశం మాత్రమే కాదు; అది అపరిమితమైన జ్ఞానానికి నిలయం, విజ్ఞానానికి ప్రధాన కేంద్రం మరియు విద్యార్థుల ఆశయాలకు, భవిష్యత్తుకు నిజమైన మార్గదర్శకం" అని పేర్కొన్నారు. ఒక మంచి పుస్తకం మనిషికి జీవితాంతం తోడుండే ఉత్తమ స్నేహితుడని, పుస్తకాలు చదవడం వల్ల ఆలోచనా శక్తి పెరగడమే కాకుండా మంచి-చెడులను విశ్లేషించే వివేకం కలుగుతుందని తెలిపారు.ప్రాచీన చరిత్రను తెలుసుకోవడానికి, విజ్ఞానాన్ని నిరంతరం అభివృద్ధి చేసుకోవడానికి మరియు ఈ ప్రపంచాన్ని సరిగ్గా అర్థం చేసుకోవడానికి పుస్తక పఠనం ఎంతగానో ఉపయోగపడుతుందని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.?అనంతరం కళాశాల గ్రంథపాలురు (లెక్చరర్) అనుముల మోహన్ మాట్లాడుతూ.. "భారతీయ గ్రంథాలయ పితామహుడు ఎస్.ఆర్. రంగనాథన్ 134వ జయంతిని జరుపుకోవడం ఎంతో గర్వకారణం. ఆయన పడ్డ నిరంతర కృషి ఫలితంగానే మన దేశంలో గ్రంథాలయ వ్యవస్థకు ఒక నిర్దిష్టమైన రూపురేఖలు ఏర్పడ్డాయి" అని గుర్తుచేశారు. విద్యార్థి దశలో, ముఖ్యంగా ఇంటర్మీడియట్ విద్యార్థుల జీవితంలో గ్రంథాలయాలకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా సాహిత్యం, చరిత్ర, విజ్ఞాన శాస్త్రం, పోటీ పరీక్షల పుస్తకాలు, గొప్ప వ్యక్తుల జీవిత చరిత్రలు,దినపత్రికలు మరియు ప్రముఖ మ్యాగజైన్‌లు నిరంతరం చదవడం ద్వారా లోకజ్ఞానాన్ని విస్తృతం చేసుకోవచ్చని సూచించారు.ప్రస్తుత ఆధునిక కాలంలో మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా మానవ జీవితంలో భాగమయ్యాయని, వాటిని పూర్తిగా దూరం చేసుకోవాల్సిన అవసరం లేదని, అయితే వాటిని కేవలం విజ్ఞాన సాధనాలుగా సద్వినియోగం చేసుకుంటూనే ప్రతి ఒక్కరూ రోజువారీ దినచర్యలో కొంత సమయాన్ని పుస్తక పఠనానికి తప్పనిసరిగా కేటాయించాలని మోహన్ సార్ కోరారు.?లెక్చరర్ మోహన్ సార్‌కి ఘన సన్మానం కళాశాల విద్యార్థులలో పఠనాభిలాషను పెంచుతూ, గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహిస్తున్న లైబ్రేరియన్ అనుముల మోహన్ గారి సేవలను గుర్తించి, ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం ఆయనను శాలువా మరియు పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ అంతోటి తిరుపతి రావు, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పంబి లక్ష్మీకాంతం, వున్నాం రామకృష్ణ, మొగిలి రమేష్, సారా రాజేంద్ర, తగరం యశోద, యుడిసి మదర్ సాహెబ్, జశ్వంత్, బుజ్జమ్మ, అరుణ మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పోలంపల్లి ప్రాజెక్ట్ డిజైన్ ఖరారు -- పూర్తి అంచనాల కోసం ప్రభుత్వానికి పంపనున్న అధికారులు...



**వత్సవాయి ఖమ్మం జిల్లా ఆగస్టు 12 తెలుగు జ్యోతి ప్రతినిధి:**

వత్సవాయి మండలం పోలంపల్లి ప్రాజెక్ట్ మరమ్మత్తుల నిమిత్తం శాసనసభ్యులు శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మరియు ఇరిగేషన్ శాఖ అధికారులు గత ఆగస్టు 7వ తేదీన అడ్వైజర్ శ్రీ ఎం. వెంకటేశ్వరరావు ని కలిశారు. ఈ సందర్భంగా చర్చించిన ప్రాజెక్టు డిజైన్‌ను ఆయన ఖరారు చేయగా, ఆ డిజైన్‌ను నేడు అధికారికంగా అందజేయడం జరిగింది.ప్రభుత్వం ఆమోదించిన ఈ డిజైన్ ప్రకారం, ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి అంచనాలను (ఎస్టిమేట్స్) తయారు చేసి ప్రభుత్వానికి పంపవలసిందిగా అధికారులను కోరడం జరిగింది.ఇదే అంశంపై శాసనసభ్యులు శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) నేడు తమ నివాసంలో ఇరిగేషన్ అధికారులతో మరియు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ శ్రీ పొన్నం బాలాజీతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో అంచనాలను వీలైనంత త్వరగా తయారు చేసి అందించవలసిందిగా ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్నేరు డ్యామ్ చైర్మన్ పొన్నం బాలాజీ మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్ప్రింట్ డయాగ్నస్టిక్ సెంటర్ 4వ వార్షికోత్సవ వేడుకలు




**తెలుగు జ్యోతి హైదరాబాద్ ఆగస్టు 12 :**

హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని స్ప్రింట్ డయాగ్నస్టిక్ సెంటర్ 4వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన వైద్య పరీక్షలు అందుబాటులోకి తీసుకురావడంలో డయాగ్నస్టిక్ సెంటర్ల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ఆధునిక సాంకేతికతతో వేగవంతమైన, కచ్చితమైన వైద్య నిర్ధారణ సేవలను అందిస్తూ స్ప్రింట్ డయాగ్నస్టిక్ సెంటర్ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. నాలుగేళ్లుగా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను కొనసాగిస్తూ భవిష్యత్తులో మరింత విస్తృత స్థాయిలో సేవలు అందించేందుకు కృషి చేస్తామని సెంటర్ నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది, స్థానిక ప్రముఖులు, ఆరోగ్య రంగ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## గుండె శస్త్రచికిత్స పొందిన బిఆర్ఎస్ నేతను పరామర్శించిన మాజీ జడ్పీటీసీ బానోత్ కొండ...



త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగొస్తారంటూ మస్తాన్ కుటుంబ సభ్యులకు ధైర్యం...

**బోనకల్ ఖమ్మం జిల్లా ఆగస్టు 12 తెలుగు జ్యోతి ప్రతినిధి:**

బోనకల్ ఇటీవల గుండెకు శస్త్రచికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న బిఆర్ఎస్ పార్టీ నాయకుడు, స్థానిక ప్రముఖుడు షేక్ గుంటూరు మస్తాన్ ను మాజీ జడ్పీటీసీ బానోతు కొండ, బోనకల్ సహకార సంఘం మాజీ అధ్యక్షుడు గుండపనేని సుధాకర్ రావు పరామర్శించారు.గురువారం బోనకల్ లోని మస్తాన్ నివాసానికి చేరుకున్న పలువురు బీఆర్ఎస్ నాయకులు,ప్రజాప్రతినిధులు మరియు స్థానికులు ఆయనను నేరుగా కలిసి పరామర్శించారు.

**ఆరోగ్య పరిస్థితిపై ఆరా...**

ఈ సందర్భంగా మస్తాన్ ఆరోగ్య పరిస్థితిని బానోతు కొండ, సుధాకర్ రావు వివరంగా అడిగి తెలుసుకున్నారు. వైద్యులు అందిస్తున్న వైద్య సేవలు, జాగ్రత్తల గురించి మస్తాన్ కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఆయన త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యంతో పూర్తిస్థాయిలో కోలుకుని, తిరిగి సాధారణ జీవితం ప్రారంభించాలని ఆకాంక్షించారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, మస్తాన్ త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు నేతలు తెలిపారు.?ఈ పరామర్శ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, స్థానిక ముఖ్యాధికారులు మరియు మిత్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.తేల్లూరి రమేష్, గుగులోతు శ్రీను, గుగులోతు రమేష్, రంగ జనార్దన్ రావు, మరీదు శేషు, జర్పుల శివకృష్ణ, శ్రీను, షేక్ మీరా సాహెబ్, చిట్టూరి శ్రీనివాసరావు, ఉప్పర శ్రీను, అంతటి శ్రీను, గంగుల పుల్లయ్యతో పాటు పలువురు స్థానికులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## దేపల్లె కుమార్ గౌడ్‌కు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ జన్మదిన శుభాకాంక్షలు



పాల్గొన్న చేగుర్ సింగిల్ విండో చైర్మన్ పసుల బుచ్చయ్య

**షాద్‌నగర్ ప్రతినిధి, ఆగస్టు 12 (తెలుగు జ్యోతి):**

నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేపల్లె కుమార్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకుని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. షాద్‌నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కుమార్ గౌడ్‌ను సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, కుమార్ గౌడ్ ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలని, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆకాంక్షించారు. ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని కోరారు.కార్యక్రమంలో చేగూర్ సింగిల్ విండో చైర్మన్ పసుల బుచ్చయ్య, షాద్‌నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, కొత్తూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జే. సుదర్శన్ గౌడ్, బుగ్గోనిగూడ సర్పంచ్ బుగ్గ సాలయ్య, చేగూర్ ఉపసర్పంచ్, నందిగామ మండల ఉపసర్పంచుల సంఘం అధ్యక్షుడు ఆవుల మంద శివశంకర్, చేగూర్ సింగిల్ విండో డైరెక్టర్ పబ్బే శ్రీశైలం, బండోనిగూడ

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సత్యానంద కుటుంబానికి గ్రామస్తుడి ఉదారత: రూ.10 వేల ఆర్థిక సాయం అందజేత....

**బోనకల్ ఖమ్మం జిల్లా ఆగస్టు 12 తెలుగు జ్యోతి ప్రతినిధి:**

ఇటీవల చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన విజన్ ఆంధ్ర విలేకర్ మందా సత్యానంద కుటుంబాన్ని ఆదుకునేందుకు నమస్తే తెలంగాణ విలేకర్ తమ్మారపు బ్రహ్మం మానవత్వం చాటుకున్నారు. సొంత ఊరి వ్యక్తిని కోల్పోవడం పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, సాటి గ్రామస్తుడిగా తనవంతు సామాజిక బాధ్యతగా గురువారం నాడు బాధిత కుటుంబ సభ్యులను నేరుగా కలిసి రూ.10,000 ఆర్థిక సహాయాన్ని నగదు రూపంలో అందజేశారు.?

**ఈ సందర్భంగా తమ్మారపు బ్రహ్మం మాట్లాడుతూ...**

"మా ఊరికి చెందిన సత్యానంద ప్రమాదవశాత్తు మరణించడం చాలా బాధాకరం. ఆయన కుటుంబం ప్రస్తుతం అత్యంత క్లిష్ట పరిస్థితిలో ఉంది. ఈ కష్ట సమయంలో వారికి తోడుగా నిలవడం మనందరి బాధ్యత. నా వంతుగా ఈ చిన్న సహాయం అందించాను. స్థానిక దాతలు, గ్రామస్తులు కూడా ముందుకు వచ్చి ఈ పేద కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని కోరుతున్నాను" అని విజ్ఞప్తి చేశారు.అనుకోని విపత్తుతో పుట్టెడు దుఃఖంలో ఉన్న తమను పరామర్శించి, ఆర్థికంగా చేయూతనందించినందుకు సత్యానంద కుటుంబ సభ్యులు చూసి తమ్మారపు బ్రహ్మం కంటతడి పెడుతూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామస్తులు, పాల్గొని బాధిత కుటుంబానికి సానుభూతి తెలిపారు.



# ఫేక్ ఇన్సూరెన్స్ పేరట భారీ స్కాం చేసిన టిడిపి మాజీ ప్రెసిడెంట్....

ఎస్పీకి ఆన్లైన్లో ఫిర్యాదు చేసిన "మాజీ వైసిపి జడ్పిటిసి "
తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం:

ఫోర్జరీ పత్రాలు, నకిలీ ఆధార్--పాన్ కార్డులు సృష్టించి వివిధ ఇన్సూరెన్స్ కంపెనీల నుంచి భారీ మొత్తంలో క్లెయిమ్‌లు పొందినట్లు బెండి గోవిందరావు ఆరోపించారు, ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని ఆమదాలవలస జడ్పీటీసీ, వైఎస్సార్‌సీపీ నాయకుడు బెండు గోవిందరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు తాను ఇప్పటికే పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.ఆమదాలవలస మండలం వంజంగి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, టీడీపీ కార్యకర్త ఎండ అప్పలనాయుడుకు సంబంధించిన వ్యవహారంలో పలు అనుమానాస్పద అంశాలు ఉన్నాయని బెండు గోవిందరావు తెలిపారు. తన వద్ద ఉన్న ఫిర్యాదు పత్రాలు, అందులో పేర్కొన్న వివరాల ఆధారంగా అధికారులు అన్ని కోణాల్లో విచారణ చేపట్టాలని కోరారు.

**గణపతిరావు ఇన్సూరెన్స్ క్లెయిమ్‌పై ఆరోపణలు.....**

గోవిందరావు తెలిపిన వివరాల ప్రకారం.. ఎండ అప్పలనాయుడు తన తమ్ముడు ఎండ గణపతిరావుకు క్యాన్సర్ వ్యాధి ఉన్న విషయం తెలిసిన అనంతరం, ఆయన మరణానికి కొంతకాలం ముందు వివిధ ఇన్సూరెన్స్ పాలసీలు తీసుకున్నట్లు బెండు గోవిందరావు తెలిపారు. ఆయా పాలసీల్లో ఎండ రాధాతో పాటు ఎండ అప్పలనాయుడిని నామినీలుగా పేర్కొన్నట్లు తెలిపారు. గణపతిరావు 2018 జనవరి 27న జేమ్స్ ఆసుపత్రి, రాగోలులో మృతి చెందినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారని తెలిపారు. అనంతరం ఎల్ఐసీతో పాటు వివిధ బీమా సంస్థల నుంచి సుమారు రూ.50 లక్షల మేర క్లెయిమ్‌లు పొందినట్లు బెండు గోవిందరావు ఆరోపించారు.
అయితే, ఈ ఆరోపణలపై సంబంధిత ఇన్సూరెన్స్ సంస్థల రికార్డులు, పాలసీ ప్రతిపాదన పత్రాలు, నామినేషన్ వివరాలు, మెడికల్ రికార్డులు, క్లెయిమ్ సెటిల్‌మెంట్ పత్రాలు తదితరాలను పరిశీలిస్తేనే వాస్తవాలు బయటపడతాయని ఆయన పేర్కొన్నారు.
అప్పారావు పేరుతో మరో రూ.70 లక్షల క్లెయిమ్‌ల ఆరోపణలుదఅదేవిధంగా ఎండ అప్పలనాయుడు చిన్నన్న ఎండ అప్పారావుకు సంబంధించిన వ్యవహారంపైనా అనుమానాలు ఉన్నాయని బెండు గోవిందరావు తెలిపారు. అప్పారావు ఆమదాలవలస కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలో పనిచేసి రిటైర్ అయ్యారని, ఆయనకు పీఎఫ్, బ్యాంకు ద్వారా పెన్షన్ తదితర ప్రయోజనాలు పొందారు అని తెలిపారు. అప్పారావు వయస్సు సుమారు 80 సంవత్సరాలు ఉన్న సమయంలో వివిధ ఇన్సూరెన్స్ కంపెనీల్లో పాలసీలు తీసుకున్నట్లు, అందులో ఆయన కుమారుడు ఎండ రామారావును నామినీగా పేర్కొన్నట్లు బెండి గోవిందరావు తెలిపారు. ఈ ఇన్సూరెన్స్ పాలసీ చెయ్యడానికి ఆధార్ కార్డు మరియు మరియు పాన్ కార్డు మరియు ఇతర డాకుమెంట్స్ లో డేట్ అఫ్ బర్త్ కోసం నకిలీ పత్రాలను సృష్టించారు అని తెలిపారు, అనంతరం అప్పారావు 2017 జూలై 23న అనారోగ్యంతో మృతి చెందినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారని తెలిపారు. వివిధ ఇన్సూరెన్స్ సంస్థల నుంచి సుమారు రూ.70 లక్షల వరకు క్లెయిమ్‌లు పొందినట్లు బెండు గోవిందరావు పేర్కొన్నారు. ఎల్ఐసీ, హెచ్‌డీఎఫ్‌సీ, ఎస్‌బీఐ లైఫ్, ఇతర బీమా సంస్థలకు సంబంధించిన పాలసీలు, క్లెయిమ్ పత్రాలను అధికారులు పూర్తిస్థాయిలో పరిశీలించాలని కోరారు.నకిలీ పత్రాల ఆరోపణలపై ఫోరెన్సిక్ విచారణ చేయాలి,అప్పారావుకు సంబంధించిన ఆధార్, పాన్ తదితర గుర్తింపు పత్రాలను నకిలీగా సృష్టించి ఉపయోగించారనే బెండు గోవిందరావు తెలిపారు. ఆ పత్రాలు నిజమైనవా? నకిలీవా? ఎవరు తయారు చేశారు? ఎందుకు ఉపయోగించారు? పాలసీల సమయంలో సమర్పించిన పత్రాలు అసలైనవేనా? అనే అంశాలపై ఫోరెన్సిక్, డిజిటల్ డాక్యుమెంట్ పరిశీలన జరపాలని డిమాండ్ చేశారు.అలాగే పాలసీలు తీసుకున్న



తేదీలు, ప్రీమియం చెల్లింపులు, నామినేషన్ మార్పులు, వైద్య ధ్రువపత్రాలు, మరణ ధ్రువపత్రాలు, క్లెయిమ్ దరఖాస్తులు, బ్యాంకు ఖాతాలకు జరిగిన చెల్లింపులు తదితర వివరాలను పరిశీలిస్తే పూర్తి వాస్తవాలు వెలుగులోకి వస్తాయని అన్నారు.రూ.1.20 కోట్ల క్లెయిమ్‌లపై అనుమానాలు,రెండు వేర్వేరు వ్యవహారాల్లో కలిపి సుమారు రూ.1.20 కోట్ల మేర ఇన్సూరెన్స్ క్లెయిమ్‌లపై ఉన్న పిర్యాదు నేపథ్యంలో, ఇది సాధారణ వ్యవహారమా? లేక పత్రాల మోసానికి సంబంధించిన వ్యవహారమా? అన్నది దర్యాప్తు ద్వారా తేలాల్సి ఉందని బెండు గోవిందరావు అన్నారు."తప్పుడు పత్రాలు, నకిలీ డాక్యుమెంట్లతో ఇన్సూరెన్స్ పాలసీలు తీసుకుని భారీ మొత్తంలో క్లెయిమ్‌లు పొందుతున్నారు. దీనిపై అధికారులు మౌనంగా ఉండకుండా పూర్తి స్థాయి దర్యాప్తు చేయాలి" అని ఆయన డిమాండ్ చేశారు.

**ఎస్పీ నుంచి ఎస్ఐ వరకు ఫిర్యాదు.**

ఈ ఆరోపణలపై తాను శ్రీకాకుళం జిల్లా ఎస్పీ, డీఎస్పీ, సీఐ, ఆమదాలవలస ఎస్ఐలకు రిజిస్టర్ పోస్టు ద్వారా ఫిర్యాదులు పంపినట్లు బెండు గోవిందరావు తెలిపారు. సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరినట్లు చెప్పారు.ఈ వ్యవహారంలో పై వాస్తవలును పోలీసు దర్యాప్తులో తెలుతాయిఅని, అవసరమైతే సంబంధిత ఇన్సూరెన్స్ కంపెనీలు, బ్యాంకులు, ఆసుపత్రులు, గుర్తింపు పత్రాల జారీ సంస్థల నుంచి రికార్డులు సేకరించి విచారణ జరపాలని ఆయన కోరారు.

# 55 ఏళ్ల వృద్ధురాలు అదృశ్యశీ ..



తెలుగుజ్యోతి,శేరిలింగంపల్లి, ఆగస్టు 12:

మతి స్థిమితం లేని వృద్ధురాలు అదృశ్యమైన ఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మక్తా మహబూబ్‌పేట్ లో నివసించే పి. యాదమ్మ (55) గత 15 రోజులుగా కనిపించకుండా ఎక్కడి కో వెళ్ళింది. ఆమెకు కొంత కాలంగా మానసికస్థితి సరిగా ఉండదనీ కుటుంబ సభ్యులు తెలిపారు. ఎవరికైనా ఈమె గురించి సమాచారం తెలిసినట్లయితే దయచేసి వెంటనే o91 89783 54896 సమాచారం అందించాలని వారి కుటుంబ సభ్యులు కోరారు.

# చిరునోముల గ్రామ కాంగ్రెస్ అధ్యక్ష పీఠానికి తీవ్ర పోటి: బరిలో తెల్లబోయిన సుమన్

చిరునోముల కాంగ్రెస్ 'పీఠం' పోరు: 11 ఏళ్ల తర్వాత మళ్లీ వేడెక్కిన గ్రామ రాజకీయం!..
డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆశీస్సులు ఎవరికి దక్కుతాయోనని తీవ్ర ఉత్కంఠ!..



బోనకల్ ఖమ్మం జిల్లా ఆగస్టు 12 తెలుగు జ్యోతి ప్రతినిధి:

మండల రాజకీయాల్లో తీరొక్క చర్చకు దారితీస్తూ చిరునోముల గ్రామ కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఎంపిక ప్రస్తుతం తీవ్ర ఉత్కంఠను రేపుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా పార్టీ గ్రామ కమిటీ ఏర్పాటుపై నాయకులు కసరత్తు ప్రారంభించగా, రేసులో పలువురు కాంగ్రెస్ నాయకులు ముమ్మరంగా పోటీ పడుతుండటంతో స్థానిక రాజకీయం ఆసక్తికర మలుపులు తిరుగుతోంది. ముఖ్యంగా, స్థానిక నాయకుడు తెల్లబోయిన సుమన్ గ్రామ అధ్యక్ష పదవికి తాను సిద్ధంగా ఉన్నానని తెగేసి చెప్పడమే కాకుండా, బరిలో నిలవడంతో ఈ పీఠం ఎవరికి దక్కుతుందనేది మండల వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది.?సుమారు 11 సంవత్సరాల క్రితం చిరునోముల గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నరసయ్య శాస్త్రిని పార్టీ శ్రేణులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నాయి. ఆ సమయంలో కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు ఏకాభిప్రాయంతో పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు.వాస్తవానికి మిగతా ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు గ్రామ కమిటీల ఎంపికలు జరుగుతున్నప్పటికీ, వివిధ రాజకీయ సామాజిక కారణాల వల్ల చిరునోములలో ఈ ప్రక్రియ సుదీర్ఘకాలం పాటు ఆలస్యమవుతూ వచ్చింది.??పది రోజుల కిందట కొత్త గ్రామ కమిటీని ఏర్పాటు చేసేందుకు మండల స్థాయి కాంగ్రెస్ కీలక నాయకులు గ్రామానికి విచ్చేశారు.అయితే, గ్రామ అధ్యక్ష పదవి కోసం తెల్లబోయిన సుమన్‌తో పాటు మరికొందరు కీలక నాయకులు కూడా తీవ్ర స్థాయిలో పోటీ పడ్డారు.?"గ్రామ అధ్యక్షుడిగా నేనే ఉంటాను, నాకే ఆ అర్హత ఉంది" అని సుమన్ గట్టిగా పట్టుబట్టడం, మిగిలిన పోటీదారులు కూడా ఏమాత్రం తగ్గకపోవడంతో సమావేశంలో తీవ్ర గందరగోళం నెలకొంది.కార్యకర్తల మధ్య విభేదాలు పొడసూపడంతో పరిస్థితి చేయి దాటకుండా ఉండేందుకు స్థానిక నాయకులు ఎంపిక ప్రక్రియను తాత్కాలికంగా నిలిపివేసి (వాయిదా వేసి) అక్కడ నుంచి వెళ్లిపోయారు.?హైకమాండ్ వద్దకు 'చిరునోముల' పంచాయితీ.. చూపులన్నీ భట్టి వైపే!గ్రామంలో పరిష్కారం కాకపోవడంతో ప్రస్తుతం చిరునోముల కాంగ్రెస్ అధ్యక్ష పదవి పంచాయితీ అధిష్ఠానం వద్దకు చేరింది.రేసులో ముందంజలో ఉన్న తెల్లబోయిన సుమన్ తన వర్గంతో కలిసి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (డిప్యూటీ సీఎం) మల్లు భట్టి విక్రమార్క ఆశీస్సుల కోసం తీవ్రంగా ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

**సుమన్ వర్గం ధీమా:**

అధిష్ఠానం వద్ద ఉన్న పట్టు, పెద్దల ఆశీస్సులతో గ్రామ అధ్యక్ష పీఠం ఖచ్చితంగా తమకే దక్కుతుందని సుమన్ వర్గీయులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఇతర పోటీదారులు కూడా తమదైన శైలిలో భట్టి విక్రమార్క దృష్టికి తమ సేవలను తీసుకెళ్లే పనిలో పడ్డారు.

**అధిష్ఠానం ఎవరికి పచ్చజెండా ఊపుతుంది?**

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆశీస్సులు పొంది చిరునోముల కాంగ్రెస్ జెండాను ఎవరు చేతపడతారనే దానిపై స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు తీవ్ర ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు.

# విస్తరణ పేరుతో రోడ్డును గుంతలమయం!

బాగున్న రోడ్డును తవ్వేశారు.. పనులు మాత్రం గాలికి!
లింగమయ్య కాలనీ--బీరంగూడ శివాలయం మార్గంలో ప్రజలకు నరకయాతన
ఒకటైనా వాహనం వెళ్లేది.. ఇప్పుడు అదీ లేకుండా చేశారంటున్న కాలనీవాసులు
వేగంగా పనులు పూర్తి చేయాలని ప్రజల విజ్ఞప్తి

అమీన్‌పూర్, ఆగస్టు 12: తెలుగు జ్యోతి రిపోర్టర్ మన్నె ప్రసాద్

బాగున్న రోడ్డును మరింత విస్తరించి ప్రజలకు మెరుగైన రాకపోకల సౌకర్యం కల్పించాలన్న అధికారుల నిర్ణయం మంచిదే.. కానీ విస్తరణ పనుల పేరుతో రోడ్డును తవ్వేసి, పనులను మధ్యలోనే వదిలేయడంతో ప్రజలకు మాత్రం ఇబ్బందులు తప్పడం లేదు. అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని బీరంగూడలో లింగమయ్య కాలనీ నుంచి బీరంగూడ శివాలయం వైపు వెళ్లే ప్రధాన మార్గంలో ఇదే పరిస్థితి నెలకొంది.

**బాగున్న రోడ్డు.. విస్తరణ కోసం తవ్వకాలు**

బీరంగూడ శివాలయం వైపు వెళ్లే ఈ రహదారి గతంలో రాకపోకలకు అనుకూలంగానే ఉండేది. రహదారిని మరింత విస్తరించి అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతో అధికారులు పనులు ప్రారంభించారు. రోడ్డు విస్తరణ చేపట్టడాన్ని ప్రజలు కూడా స్వాగతిస్తున్నారు.
అయితే పనులు వేగంగా పూర్తి చేయాల్సిన చోట.. రోడ్డును తవ్వి గుంతలు ఏర్పరచి అలాగే వదిలేయడంతో అసలు సమస్య మొదలైంది.

**రోడ్డు ఉంది.. కానీ వాహనాలకు దారి లేదు!**

ఇంతకుముందు ఈ మార్గంలో కనీసం ఒక వాహనం అయినా వెళ్లే అవకాశం ఉండేదని స్థానికులు చెబుతున్నారు. ప్రస్తుతం రహదారి విస్తరణ పనుల పేరుతో తవ్వకాలు చేపట్టడంతో వాహనాలు వెళ్లేందుకు కూడా తీవ్ర ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది.
దీంతో కాలనీవాసులు, ఆలయానికి వెళ్లే భక్తులు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.
"విస్తరణ పనులు చేయడం మంచిదే.. కానీ ప్రజలు వెళ్లే మార్గాన్ని పూర్తిగా మూసేసి పనులను నెమ్మదిగా కొనసాగిస్తే ఎలా?" అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

**గుంతలు గాలికి.. హెచ్చరిక బోర్డులు ఎక్కడ?**

రోడ్డుపై తవ్వకాలు చేపట్టిన ప్రాంతాల్లో కనీసం హెచ్చరిక బోర్డులు, బారికేడ్లు, రిఫ్లెక్టర్లు ఏర్పాటు చేయాల్సి ఉన్నప్పటికీ అవి లేకపోవడంతో రాత్రి వేళల్లో ప్రమాదం మరింత పొంచి ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు విస్తరణ పనులు పూర్తయ్యే వరకు ప్రజల భద్రతకు ఇబ్బంది కలగకుండా తాత్కాలిక ఏర్పాట్లు చేయాల్సిన అధికారులు.. గుంతలను అలాగే వదిలేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**ఆలయానికి వెళ్లే భక్తులకు ఇబ్బందులు**





బీరంగూడ శివాలయానికి వెళ్లే ప్రధాన మార్గం కావడంతో నిత్యం భక్తులు ఈ రహదారిని వినియోగిస్తుంటారు. ప్రస్తుతం రహదారి పరిస్థితి కారణంగా ఆలయానికి వెళ్లే ప్రజలు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.
కాలనీల నుంచి బయటకు రావడానికి, అత్యవసర పరిస్థితుల్లో వాహనాలు వెళ్లడానికి కూడా మార్గం ఇబ్బందికరంగా మారిందని స్థానికులు చెబుతున్నారు.

**పని చేయండి.. కానీ త్వరగా పూర్తి చేయండి!**

రోడ్డు విస్తరణను ఎవరూ వ్యతిరేకించడం లేదని కాలనీవాసులు స్పష్టం చేస్తున్నారు. అభివృద్ధి పనులు చేపట్టడం స్వాగతించదగిన విషయమేనని.. అయితే ఒక మార్గాన్ని పూర్తిగా తవ్వేసి ప్రజలను ఇబ్బందుల్లోకి నెట్టకుండా పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని



కోరుతున్నారు. "రోడ్డు విస్తరణ చేస్తామంటే మేము వద్దనడం లేదు. కానీ పని మొదలుపెట్టిన తర్వాత నెలల తరబడి గుంతలతో వదిలేయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేసి రాకపోకలకు మార్గం కల్పించాలి" అని కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

**అధికారులు స్పందించాలి**

అమీన్‌పూర్ డివిజన్ పరిధిలో కీలకమైన లింగమయ్య కాలనీ--బీరంగూడ శివాలయం మార్గంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను అధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని ప్రజలు కోరుతున్నారు.
ప్రజలకు ఉపయోగపడేలా చేపట్టిన అభివృద్ధి పనులే ప్రజలకు ఇబ్బందిగా మారకూడదని.. పనులను వీలైనంత వేగంగా పూర్తి చేసి రహదారిని అందుబాటులోకి తీసుకురావాలని కాలనీవాసులు కోరుతున్నారు.
అభివృద్ధి పనులు ఆపాలని కాదు.. పనులు వేగంగా పూర్తి చేయాలని మాత్రమే ప్రజల విజ్ఞప్తి.
గుంతలతో గడిపే రోజులు ఇంకెన్ని?
పనులు పూర్తయ్యేది ఎప్పుడో?
అధికారులు ఇకనైనా వేగం పెంచుతారా?

# క్యూర్ పరిధిలో పేదల సొంతింటి కల సాకారం నేడు ఇందిరమ్మ టవర్స్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా భూమిపూజ

రూ.43 కోట్లతో నాలుగు ఇందిరమ్మ టవర్ల నిర్మాణానికి శ్రీకారం.
ఏడాదిలో లక్ష ఇళ్ల నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని ప్రకటించిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ





తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి ఆగస్టు 12:

క్యూర్ పరిధిలో పేదలకు సొంతింటి కలను సాకారం చేసే దిశగా ప్రభుత్వం మరో కీలక అడుగు వేస్తోంది. నేడు (13-08-2026) సాయంత్రం 4 గంటలకు కెపిహెచ్‌బీ 7వ, 9వ ఫేజ్‌లతో పాటు గోకుల్ ప్లాట్స్ మధ్య ఉన్న 5.87 ఎకరాల స్థలంలో రూ.43 కోట్ల వ్యయంతో నాలుగు ఇందిరమ్మ టవర్ల నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి పాల్గొని భూమిపూజ చేయనున్నారు. క్యూర్ పరిధిలో ఏడాదిలో లక్ష ఇళ్ల నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని, నిర్మాణాలు పూర్తయ్యాక అర్హులైన పేదలకు లక్కీ డ్రా విధానంలో పారదర్శకంగా ఇళ్లను కేటాయించనున్నట్లు తెలిపారు.కార్యక్రమ ఏర్పాట్లను గౌరవ పి ఏ సి చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. ఆయనతో పాటు కమ్మ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ బండి రమేష్, యాదవ కో-ఆపరేటివ్ చైర్మన్ శ్రీ రఘునాథ్ యాదవ్, డీసీపీ శ్రీ రీతి రాజ్, మాజీ కార్పొరేటర్ శ్రీ నార్నె శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పిలుపునిచ్చారు.

# మహిళా సంఘాలకు గోదాములు

-మొదటిపేజీ తరువాయి

బ్యారేజీల్లో నీరు నిల్వ చేయడం లేదన్నారు. మేడిగడ్డతో పాటు సుందిళ్ల బ్యారేజీలోనూ అనేక లోపాలు ఉన్నట్లు తేలిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పగా, మూడు బ్యారేజీల విషయంలో ఎన్డీఎస్ఏను సంప్రదించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. దేవాదుల నుంచి గతంలో ఎన్నడూ లేని విధంగా 9 పంపులతో ఎత్తిపోతలు చేపట్టామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల నుంచి ఎత్తిపోతలకు సంబంధించి చిన్న చిన్న సమస్యలుంటే వాటి పరిష్కారంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని అధికారులకు సీఎం సూచించారు.

పలు ప్రాజెక్టుల కింద ఒకట్రెండు గ్రామాల్లోని కొన్ని వ్యవసాయ భూములకు పెండింగులో ఉన్న పరిహారం వెంటనే చెల్లించేలా కార్యాచరణ రూపొందించాలని సీఎం ఆదేశించారు. నీటి పారుదల, రెవెన్యూ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి ముంపు గ్రామాలు, పరిహారం, పునరావాసానికి సంబంధించి వాస్తవ నివేదిక రూపొందించాలని సీఎం ఆదేశించారు. తక్షణ ప్రభావం పడే గ్రామాలకు వెంటనే పరిహారం చెల్లించాలని సీఎం సూచించారు. ఈ పనులు పూర్తయితే బస్వాపూర్, గౌరవెల్లి ప్రాజెక్టుల్లో నీరు నింపే అవకాశం ఉంటుందని సీఎం తెలిపారు. గట్టు, గూడెందొడ్డి ఎత్తిపోతల సామర్థ్యం పెంపునకు సంబంధించి సమగ్ర అధ్యయనం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గూడెందొడ్డి పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టుకు సంబంధించి కన్సల్టెంట్‌ను నియమించాలని ముఖ్యమంత్రి సూచించారు.

"నీటిపారుదల శాఖపై నిర్వహించిన సమీక్షలో పాల్గొని ప్రాజెక్టుల పురోగతిపై అధికారులతో చర్చించాను. పెండింగ్ పనులను వేగవంతం చేయడంతో పాటు, నీటి లభ్యత, ప్రాజెక్టుల నిర్వహణ, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించాను. రైతులకు సాగునీరు అందేలా, ప్రతి ఎకరాకు నీటి భరోసా కల్పించే దిశగా సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించాను. తెలంగాణ రైతాంగానికి సాగునీటి భద్రత కల్పిస్తూ, రాష్ట్ర వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం"

**ఉద్దేశపూర్వకంగా ఎగవేస్తే చర్యలు తీసుకుంటాం**

మిల్లర్ల నుంచి ధాన్యం బకాయిలు వసూలు చేయాల్సిందేనని రేవంత్ రెడ్డి ఆదేశించారు. ధాన్యం బకాయిల విలువకు



సమానమైన సొమ్ము వసూలు చేయాలని అధికారులకు సీఎం స్పష్టం చేశారు. వ్యాపార దృక్పథంతో మిల్లులు నడిపే వారితో సానుకూలంగా ఉంటామని, ఉద్దేశపూర్వకంగా ఎగవేస్తే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని సీఎం హెచ్చరించారు.

గత ప్రభుత్వం వేల కోట్ల రూపాయల బకాయిలకు అవకాశం ఇచ్చి, తిరిగి ఆ తప్పును తమ ప్రభుత్వానికి అంటగట్టే ప్రయత్నం చేస్తోందని సీఎం మండిపడ్డారు. ఇప్పటికే బకాయిల వసూలులో కొంత పురోగతి ఉందన్న సీఎం, ప్రతీ ధాన్యం గింజకు సంబంధించిన బకాయి వసూలు చేయాల్సిందేనన్నారు. బకాయిల వసూలు కోసం విధివిధానాలు రూపొందించాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. విధివిధానాలపై మంత్రివర్గ ఉపసంఘం చర్చించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలన్నారు.

**మహిళా సంఘాలకు గోదాములు**

మిల్లింగ్ బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగిస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రతీ సీజన్‌లో ధాన్యం నిల్వకు ఇబ్బందులు ఎదురవుతున్నందున ఇప్పటి నుంచే తగిన కార్యాచరణ రూపొందించాలని అధికారులకు సూచించారు. ధాన్యం దిగుబడి ఎక్కువగా వచ్చే నల్గొండ, సూర్యాపేట, నిజామాబాద్, పెద్దపల్లి, కామారెడ్డి జిల్లాల్లో సైలో బ్యాగ్ నిర్మాణాలను పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టాలని ఆదేశించారు. స్వయం సహాయక సంఘాలకు సైలో బ్యాగ్ నిర్మాణాల కోసం నియోజకవర్గానికి 50 నుంచి 100 ఎకరాల భూమిని కేటాయిస్తామని సీఎం తెలిపారు. దీనిపై రెవెన్యూ, పౌరసరఫరాలు, మహిళా సంక్షేమ శాఖల మంత్రులతో సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. మార్కెట్‌లో ఉన్న గోడౌన్‌లను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సీఎం సూచించారు. మహిళ సంఘాలకు గోదాములు నిర్మించాలన్న సీఎం, పైలట్ ప్రాజెక్టుగా 5 నియోజకవర్గాల్లో మహిళా సంఘాలకు గోదాములు నిర్మించాలన్నారు. వీబీ జీ రామ్‌జీలో ఫ్లాట్‌పాంల నిర్మాణానికి అవకాశం ఉన్నందున, విశాలమైన ఫ్లాట్‌పాంలు నిర్మించి జర్మన్ టెంట్లతో ధాన్యం నిల్వ చేసే అవకాశాలను పరిశీలించాలని సీఎం సూచించారు. మండల, గ్రామ స్థాయిలో ఉన్న ప్రైవేటు గోదాములు, ధాన్యం నిల్వకు ఉపయోగపడే కల్యాణ మండపాలు, పాత థియేటర్లు, ఇతర షెడ్లను ముందుగానే గుర్తించి ధాన్యం నిల్వకు లీజుకు తీసుకోవాలని సీఎం సూచించారు. సమీక్షలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఉన్నతాధికారులు శేషాద్రి, స్టీఫెన్ రవీంద్ర, రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధి తూడి దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మందుల విక్రయాల్లో మెడికల్ దుకాణాల ఇష్టారాజ్యం

# అర్హత లేని వారే ఎక్కువ!

ఆరోగ్యం బాగుపడాలంటే ఔషధాలను నిర్ణీత మోతాదులో తగిన సందర్భాల్లో వినియోగించాలి. శిక్షణ పొందిన వైద్యుల సిఫార్సుకు అనుగుణంగా ఇది ఉండాలి. కానీ కొన్ని మందుల దుకాణాల్లో అమ్మకాలు ఇష్టారీతిన సాగుతున్నాయి. మందుల దుకాణంలో ఫార్మసిస్టు ఉండాలనేది నిబంధన. కానీ చాలావరకు ఇది అమలవడం లేదు. ఫార్మసీ పూర్తిచేసిన వారి సర్టిఫికేట్ ఉపయోగించి, ఇతర వ్యక్తులు దుకాణాలను ఏర్పాటు చేస్తున్నారు. మందుల అమ్మకాలను హెచ్?-1 రిజిస్టర్లలో నమోదు చేయాలన్న విషయాన్నీ విస్మరిస్తున్నారు. గడువు దగ్గరపడిన మందులను ఎప్పటికప్పుడు పరీక్షిస్తూ తొలగిస్తూ ఉండాలి. ఆర్ఎంపీలు చెప్పారనో, తెలిసిన వారు అడిగారనో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా క్షేత్రస్థాయిలో మందుల విక్రయాలు జరుగుతున్నాయి. మరోవైపు గర్భవిచ్ఛిత్తి మందులను గుట్టుగా విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. డాక్టర్ల సిఫార్సుకు అనుగుణంగానే యాంటీబయాటిక్? మందులు వాడాలి. కానీ కొందరు అత్యుత్సాహంతో నేరుగా వాటిని వాడుతున్నారు. దీంతో భవిష్యత్తులో అనారోగ్య సమస్యలొస్తాయి. అమ్మకాల సమయంలో కఠినంగా ఉండాల్సిన వ్యక్తులూ దాన్ని పట్టించుకోవడం లేదు.

**వ్యాపారంలో లాభాల కోసం ఇలా**

'మా వాళ్లకు రెండు రోజులుగా జ్వరం. ఒంటి నొప్పులు, ఏవైనా మందులివ్వండి' అంటూ మందుల దుకాణాలకు వెళ్తే అక్కడున్న వ్యక్తులు మందులను ఇచ్చేస్తున్నారు. అంతేకాదు వాటిని ఎలా వాడాలో చెప్పేస్తున్నారు. అలాగని వారేం శిక్షణ పొందినవారు కాదు. అనుభవంతోనే అలా చేసేస్తున్నారు. అది విషజ్వరమా, ఇంకేదైనా తీవ్రత ఉన్న అనారోగ్య సమస్యనా అని తెలుసుకోకుండా, ఎటువంటి పరీక్షలు లేకుండానే మందులు ఇచ్చేస్తారు. కొన్ని సందర్భాల్లో వీరిచ్చే మందులతో ఫలితం ఉండదు. పైపెచ్చు పరిస్థితి ఇంకాస్త తీవ్రమయ్యే అవకాశమూ లేకపోలేదు. కానీ, కొన్ని దుకాణాల్లో ఇవేవీ పట్టించుకోవడం లేదు. నేరుగా వెళ్లి అడిగినా, తెల్ల కాగితంపై రాసుకొని వెళ్లినా మందులు ఇచ్చేస్తున్నారు. గిరాకీ వచ్చింది, లాభం మిగులుతుందన్న భావనతోనే ఇలా వ్యవహరిస్తున్నారు.



మెడికల్ హోల్‌సేల్, రిటైల్ మందుల దుకాణాలు, ఏజెన్సీల్లో క్రమం తప్పకుండా తనిఖీలు చేపడుతూ అమ్మకాలను పర్యవేక్షించడం, ప్రజారోగ్యాన్ని పరిరక్షించడం ఔషధ నియంత్రణ శాఖ బాధ్యత. ఆదిలాబాద్? జిల్లాలో శాఖ పనితీరు విమర్శలకు కారణమవుతోంది. కేవలం ఇలా ఆరోపణలొచ్చినప్పుడు మినహా మిగతా సందర్భాల్లో తనిఖీలుండవనే విమర్శలున్నాయి. ఫిర్యాదు చేసేందుకు , సమాచారమిచ్చేందుకు ఫోన్? చేసినా స్పందించరనే భావన నెలకొంది. శాఖ కార్యాలయం పట్టణానికి దూరంగా ఉన్న కలెక్టరేట్‌లో ఉండటమూ వీరికి కలిసొచ్చినట్లవుతోంది. జనం కూడా అంతదూరం రాలేకపోవడంతో వీరు కార్యాలయానికి వచ్చినా, రాకపోయినా ఫర్వాలేదన్న పరిస్థితి నెలకొంది.

**అర్హత లేని వారే ఎక్కువ**

మెడికల్ దుకాణాలు ఔషధ నియంత్రణ శాఖ అనుమతి పొందిన తర్వాతే ఏర్పాటుచేసుకోవాలి. కానీ ఇటీవల మందుల దుకాణాల్లో అర్హత కలిగిన ఫార్మాసిస్టులు లేరు. ఎక్కువ చోట్ల పది, ఇంటర్? చదివిన వారే పనిచేస్తున్నారు. అయితే బీ, డీ ఫార్మసీ చదివిన వారికి ఎక్కువ వేతనాలు ఇవ్వాల్సి వస్తుందని వారిని నియమించుకోవడం లేదు. తక్కువ జీతానికి పని చేసేవారికి ప్రాధాన్యం ఇస్తున్నారు. చాలాచోట్ల వినియోగదారులు అడిగిన యాంటీ బయాటిక్స్?, ఇతర మందులు ఇస్తున్నారు.

**ఈ జాగ్రత్తలు తప్పనిసరి :**

ఫార్మసీ ఫోన్‌నంబరు, చిరునామా, డీసీఏ లేదా సీడీఎస్‌సీవోల లాంటి ప్రభుత్వ నియంత్రిత సంస్థల లైసెన్స్? ఉందా లేదా పరిశీలించాలి.

వైద్యుడి చీటీ ఉంటేనే అమ్మకాలు చేసే దుకాణాల్లో కొనుగోలు చేయాలి.

డిస్కౌంట్లు ఎక్కువగా ఇస్తే అనుమానించాలి.

ఔషధాల కొనుగోళ్లపై ఫిర్యాదులు ఉంటే రాష్ట్ర డ్రగ్? కంట్రోల్? అడ్మినిస్ట్రేషన్? అధికారులకు పనిదినాల్లో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల్లోపు ఫిర్యాదు చేయొచ్చని తెలంగాణ డీసీఏ డైరెక్టర్? జనరల్? పేర్కొన్నారు.

## క్రమశిక్షణ అలవర్చుకున్న ఖైదీలకు శిక్షాకాలం తగ్గించేందుకు కృషి

**చర్లపల్లి (మేడిపల్లి):** నాలుగు గోడల మధ్య బంధీ అయిన ఖైదీలు సరస్వతీపుత్రులుగా ఎదిగేందుకు జైళ్ల శాఖ చేపట్టిన సంస్కరణలు సత్ఫలితాలిస్తున్నాయి. ఖైదీలు ఉన్నత చదువులు చదివేందుకు జైళ్ల శాఖ గతంలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్ (ఎన్ఐఓఎస్)తో అవగాహన ఒప్పందం కుదుర్చుకోగా... ఆశావహులంతా పట్టుదలతో చదివి, పరీక్షలు పాసై పదో తరగతి పట్టాలు పొందారు. బుధవారం చర్లపల్లిలోని కేంద్ర కారాగారంలో జైళ్ల శాఖ డీజీ డా.సౌమ్య మిశ్రా ఆధ్వర్యంలో ఎస్సెస్సీ పట్టాల పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా సౌమ్య మిశ్రా మాట్లాడుతూ.. ఉన్నతంగా చదువుకొని, క్రమశిక్షణ అలవర్చుకున్న ఖైదీలకు శిక్షాకాలం తగ్గించేందుకు కృషి చేస్తామన్నారు. భవిష్యత్తులో జీవనోపాధికి ఉపయోగపడే డేటా ఎంట్రీ ఆపరేటర్ వంటి పాఠ్యాంశాలు ఓపెన్ స్కూల్‌లో ఉన్నాయన్నారు. ఖైదీలు చూపిన పట్టుదల, క్రమశిక్షణ, నిరంతర శ్రమ, ఆత్మవిశ్వాసం, సంకల్పాన్ని ప్రశంసించారు. చర్లపల్లి జైలు నుంచి 56 మంది, నిజామాబాద్ జైలు నుంచి 15 మంది, చంచల్‌గూడ మహిళా జైలు నుంచి ఏడుగురు ఓపెన్ స్కూల్ విధానం ద్వారా విజయవంతంగా పదో తరగతి పూర్తి చేసుకున్నారు. మొత్తం 78 మందికి డీజీ సౌమ్య మిశ్రా, ఓపెన్ స్కూల్ ప్రాంతీయ డైరెక్టర్ డా.ప్రవీణ్ చౌహాన్,




జాయింట్ డైరెక్టర్ పరంప్రీత్ సింగ్‌తో కలిసి మెమోలు అందజేశారు.

## 'నీట్ పీజీ పరీక్ష కేంద్రం' మెసేజ్‌ల గందరగోళం

-మొదటిపేజీ తరువాయి

తెలియజేయాలని ఎన్‌బీఈఎంఎస్ ముందుగానే ప్రకటించింది. అందులో భాగంగా మంగళవారం అర్ధరాత్రి పలువురికి ఎస్ఎంఎస్‌లు, ఈ--మెయిల్ వెళ్లాయి. తెలంగాణలో ఉండి, దరఖాస్తు సమయంలో ఎంపిక చేసుకున్న రాష్ట్రాలకు సంబంధం లేని నగరాల పేర్లు రావడంతో విద్యార్థులు అయోమయానికి గురయ్యారు. కొందరికి తమిళనాడు, కేరళ, కర్ణాటక, ఇతర రాష్ట్రాల నగరాల పేర్లు వచ్చినట్లు అభ్యర్థులు సామాజిక మాధ్యమాల్లో వెల్లడించారు.

**హాల్‌టికెట్ వచ్చేది 27న**

ప్రస్తుతం విడుదల చేసింది కేవలం పరీక్ష రాసే నగరం సమాచారం మాత్రమే. ఇది హాల్‌టికెట్ కాదు. అసలు పరీక్ష కేంద్రం పూర్తి చిరునామా, ఇతర వివరాలతో కూడిన అడ్మిట్ కార్డులను ఆగస్టు 27న విడుదల చేయనున్నట్లు ఎన్‌బీఈఎంఎస్ షెడ్యూల్‌లో పేర్కొంది. నీట్ పీజీ పరీక్ష ఆగస్టు 30న కంప్యూటర్ ఆధారిత విధానంలో ఒకే రోజున నిర్వహించనున్నారు.

**నీట్ పీజీ సిటీ స్లిప్ విడుదల**

నీట్ పీజీ--2026 ప్రవేశ పరీక్షకు సంబంధించిన పరీక్ష నగర సమాచార స్లిప్ (సిటీ ఇంటిమేషన్ స్లిప్)ను నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ (ఎన్‌బీఈఎంఎస్) బుధవారం విడుదల చేసింది. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ అఫ్ఎశ్టుతీ౯. వ౬బ.ఱఅలో తమకు కేటాయించిన పరీక్ష నగరాన్ని తెలుసుకోవచ్చు.

**పోర్టల్‌లో సరైన సమాచారం.. అనంతరం మరో ఎస్ఎంఎస్**

ఎస్ఎంఎస్‌లు వచ్చిన తర్వాత అభ్యర్థులు రాత్రి ఒంటిగంట ప్రాంతంలో ఎన్‌బీఈఎంఎస్ అధికారిక పోర్టల్‌లోకి వెళ్లి తమ వివరాలను పరిశీలించారు. అక్కడ మాత్రం తాము నివసిస్తున్న రాష్ట్రంలోనే పరీక్ష నగరం కేటాయించినట్లు పలువురికి కనిపించింది. ఈ గందరగోళంపై ఎన్‌బీఈఎంఎస్ బుధవారం వివరణ ఇచ్చింది. సాంకేతిక సమస్య కారణంగా కొందరు అభ్యర్థులకు ఎస్ఎంఎస్‌ల ద్వారా తప్పుడు 'పరీక్ష నగరం'సమాచారం వెళ్లిందని తెలిపింది.

## 47 ఏళ్ల చరిత్రలో తొలి టవర్స్

-మొదటిపేజీ తరువాయి

కింద 600 ఇళ్లు నిర్మించనున్నారు. 1980లో కేపీహెచ్‌బీ హౌసింగ్ బోర్డు కోసం దసరా సమయంలో పేజ్ 1, 2 ప్రాంతంలో ఇళ్లకు శంకుస్థాపన చేశారు. 47 ఏళ్ల కాలంలో ఎల్ఐజీ, ఎంఐజీ, హెచ్ఐజీ, ఈడబ్ల్యుఎస్ నివాసాలు వేలల్లోనే నిర్మించింది. తొలి గేటెడ్ కమ్యూనిటీగా మలేషియన్ టౌన్‌షిప్ నిర్మాణమైంది. తాజాగా ప్రభుత్వం నిర్మించనున్న ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి టవర్స్ మాదిరి నిర్మించడం హౌసింగ్‌బోర్డు చరిత్రలోనే ఇదే మొదటిసారి.

**రూ.10 వేలు వాపస్**

హైదరాబాద్ పరిధిలోని 16 నియోజకవర్గాల్లో నిర్మిస్తున్న మొత్తం 7,340 ఇళ్లకు దరఖాస్తు గడువు ఆఖరు తేదీ ఈ నెల 15 వరకు పొడిగించి విషయం తెలిసిందే. లబ్ధిదారుల ఎంపిక కోసం ఆగస్టు 20న లాటరీ తీయాలని ప్రాథమికంగా నిర్ణయించనున్నారు. ఏడాదిలోపు ఇళ్లను నిర్మించి ఇస్తామని, ఒకవేళ ఇళ్లను కేటాయించని పక్షంలో దరఖాస్తుదారులు చెల్లించిన ధరావతు ఫీజు రూ.10 వేలను తిరిగి చెల్లిస్తామని ప్రభుత్వ యంత్రాంగం పేర్కొంది. దీనిపై ఎలాంటి సందేహాలు ఉన్నా 040-24603572 ఫోన్ నెంబరును సంప్రదించాలని ఒక ప్రకటనలో వెల్లడించారు.

**గడువు పెంపు**

ఇటీవల ఇళ్ల దరఖాస్తునకు గడువును ఈ నెల 15 వరకు పెంచారు. వరుసగా రెండో శనివారం, బోనాల సెలవులు రావడంతో గడువు పెంచాలని వివిధ వర్గాల నుంచి వచ్చిన వినతులను పరిగణనలోనికి తీసుకుని దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయించినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్? పేర్కొన్నారు. దరఖాస్తుల పరిశీలన, లాటరీ ప్రక్రియ మాత్రం ఆలస్యం కాకుండా చూడాలని హౌసింగ్ బోర్డుకు మంత్రి సూచించారు. ఈ నెలాఖరు నాటికి కేటాయింపు ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

**కేవలం రూ.6 లక్షలకే ఫ్లాట్**

ఇళ్ల కోసం జులై 21 నుంచి ఆగస్టు 15 వరకు మీ సేవ ద్వారా దరఖాస్తులను గృహ నిర్మాణ శాఖ స్వీకరిస్తోంది. బహిరంగ మార్కెట్?లో రూ.30-58 లక్షల వరకు ధర పలికే ఫ్లాట్లను ప్రజల సంక్షేమం కోసం కేవలం రూ.6 లక్షలకే ఇస్తున్నట్లు అధికార వర్గం స్పష్టం చేసింది. ఇళ్ల లబ్ధిదారులకు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయనున్నట్లు తెలిపింది. దరఖాస్తు సమయంలో ఎటువంటి కుల, ఆదాయపత్రాలు సమర్పించాల్సిన అవసరం లేదని వెల్లడించింది.

## తెలంగాణలో పెరిగిన పోలింగ్ కేంద్రాలు

-మొదటిపేజీ తరువాయి

ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు వేసేలా మార్పులు, చేర్పులు చేశారు. వివిధ జిల్లాల్లో 551 పోలింగ్ కేంద్రాల ప్రాంతం, 335 కేంద్రాల పేర్లు మారాయి. కొత్తగా 460 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా 92 బూత్‌ల రద్దు లేదా విలీనం చేశారు. మొత్తం మీద రాష్ట్రవ్యాప్తంగా 368 పోలింగ్ కేంద్రాలు పెరిగాయి. అత్యధికంగా హైదరాబాద్ జిల్లాలో 4094 పోలింగ్ కేంద్రాలు ఖరారు కాగా అతి తక్కువగా ములుగు జిల్లాలో 308 ఉన్నాయి.

## నేటి నుంచి ఎంబీబీఎస్, బీడీఎస్ మేనేజ్‌మెంట్ కోటా కౌన్సెలింగ్

**20వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్‌కు అవకాశం**



**హైదరాబాద్:** తెలంగాణలోని ప్రైవేట్ వైద్య, దంత కళాశాలల్లో 2026--27 విద్యా సంవత్సరానికి మేనేజ్‌మెంట్ కోటా కింద ఎంబీబీఎస్, బీడీఎస్ ప్రవేశాల ప్రక్రియ గురువారం నుంచి ప్రారంభం కానుంది. ఈ మేరకు కాళోజీ నారాయణరావు ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం బుధవారం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈనెల 13 ఉదయం 6 గంటల నుంచి ఈ నెల 20 సాయంత్రం 6 గంటల వరకు అభ్యర్థులు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకొని ధ్రువపత్రాలను అప్‌లోడ్ చేయాలి. దరఖాస్తుల పరిశీలన అనంతరం తాత్కాలిక మెరిట్ జాబితాను విడుదల చేస్తారు. వెబ్ ఆప్షన్ల తేదీలను తర్వాత ప్రకటిస్తారు. నీట్--2026లో అర్హత సాధించిన అభ్యర్థులు మాత్రమే మేనేజ్‌మెంట్ కోటా ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి. జనరల్, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు కనీస అర్హత 213 మార్కులు కాగా, ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు 177 మార్కులుగా నిర్ణయించారు. మేనేజ్‌మెంట్ కోటాలోని బీ కేటగిరీ సీట్లలో 85 శాతం తెలంగాణ స్థానికులకు కేటాయిస్తారు. మిగిలిన 15 శాతం సీట్లను దేశవ్యాప్తంగా అభ్యర్థులతో భర్తీ చేస్తారు. సీ కేటగిరీ, ఎన్ఆర్ఐ కోటా సీట్లకు దేశవ్యాప్తంగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్, ప్రాసెసింగ్ ఫీజుగా రూ.12 వేలు చెల్లించాలి. ఈ ఫీజు తిరిగి చెల్లించరు. ఎంబీబీఎస్ బీ కేటగిరీకి విశ్వవిద్యాలయ ఫీజు రూ.40 వేలు, సీ కేటగిరీ/ఎన్ఆర్ఐకి రూ.70 వేలు ఉంటుంది. బీడీఎస్‌కు వరుసగా రూ.20 వేలు, రూ.40 వేలు చెల్లించాలి. ట్యూషన్ ఫీజు మాత్రం ప్రభుత్వం జారీ చేసిన జీఓ నంబర్ 98 ప్రకారం ఉంటుంది. మేనేజ్‌మెంట్ కోటా సీట్ల సంఖ్యను ప్రస్తుతం ప్రకటించలేదు. ఎన్ఎంసీ, ఎన్‌డీసీ అనుమతించిన సీట్ల మేరకు కాలేజీల వారీగా సీట్ల వివరాలను వెబ్ ఆప్షన్లకు ముందు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో వెల్లడించనున్నారు. కాగా, ఎంపికైన విద్యార్థులు కోర్సులో చేరిన తర్వాత మధ్యలో చదువు మానేస్తే రూ.20 లక్షల డిస్‌కంటిన్యూయేషన్ బాండ్ అమలు కానుంది. నిబంధనల ప్రకారం మూడేళ్లపాటు తెలంగాణలో ఎంబీబీఎస్/బీడీఎస్ ప్రవేశాలకు అనర్హత కూడా ఉంటుంది.

తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

# మాస్ మహారాజా రవితేజ 'ఇరుముడి' ట్రైలర్ వచ్చేసింది..

మాస్ మహారాజా రవితేజ హీరోగా టాలెంటెడ్ డైరెక్టర్ శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కుతున్న మోస్ట్ అవేటెడ్ మూవీ 'ఇరుముడి' ట్రైలర్ తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలోని ఎస్.ఆర్.కె.ఆర్. ఇంజనీరింగ్ కాలేజీలో అత్యంత భారీ స్థాయిలో నిర్వహించిన ప్రత్యేక లాంచ్ ఈవెంట్‌లో చిత్ర యూనిట్ ఈ ట్రైలర్‌ను విడుదల చేసింది. ట్రైలర్ ఆద్యంతం సినిమాపై భారీ అంచనాలను పెంచేలా ఉంది. రవితేజను ఇప్పటివరకు ఎన్నడూ చూడని సరికొత్త డిఫరెంట్ వేరియేషన్‌లో ఈ చిత్రంలో చూపించబోతున్నట్లు ట్రైలర్ స్పష్టం చేస్తోంది. ఒకవైపు అదిరిపోయే మాస్ యాక్షన్ ఎలిమెంట్స్, మరోవైపు తండ్రీకూతుళ్ల మధ్య ఉండే హృదయానికి హత్తుకునే ఎమోషనల్ బాండింగ్, అలాగే కథకు తగ్గట్టుగా జోడించిన డివైన్ టచ్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ చిత్రంలో రవితేజ సరసన ప్రియా భవానీ శంకర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, సాయి కుమార్, బేబీ నక్షత్ర, అజయ్ ఘోష్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. టాలెంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్ జి.వి. ప్రకాశ్ కుమార్ ఈ సినిమాకు అద్భుతమైన బాణీలు అందిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థలు మైత్రీ మూవీ మేకర్స్ మరియు టీ-సిరీస్ సంయుక్తంగా అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ సినిమా, ప్రపంచవ్యాప్తంగా ఆగస్టు 21న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది.

ఆగస్టు 21న గ్రాండ్ రిలీజ్!



# కొలమానం లేని సరదాలు



అగ్ర దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా సమర్పణలో భద్రకాళీ పిక్చర్స్ సంస్థ తెరకెక్కిస్తున్న చిత్రం 'రోమాంచకం'. సుమంత్‌ప్రభాస్, అనంతిక సనిల్ కుమార్ జంటగా నటిస్తున్న ఈ చిత్రం ద్వారా వేణుగోపాల్ రెడ్డి దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. ప్రణయ్‌రెడ్డి వంగా నిర్మాత. సెప్టెంబర్ 3న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో మ్యూజికల్ ప్రమోషన్స్ వేగం పెంచారు. బుధవారం టైటిల్ సాంగ్‌ను విడుదల చేశారు. 'ఈ లోకం ఎంతో కొత్తగా, మారిపోయే ఈ దినం, లోకంలో ఉందీ కేవలం నువ్వు నేను ఇద్దరం, గడియారం లేని సమయాలు, కొలమానం లేని సరదాలు, అంతా మనకు సొంతాలు' అంటూ చంద్రబోస్ రచించిన ఈ పాటకు వాసుకీ వైభవ్ స్వరాల్ని అందించారు. మెలోడీ ప్రధానంగా ఈ పాట సాగింది. ప్రేమ, హాస్యం, ఉత్కంఠ కలబోసిన కథాంశమిదని మేకర్స్ తెలిపారు.



# టాలీవుడ్‌కు శ్రీలీల దూరమవుతోందా? అసలు కారణం ఇదేనా!



ఒకప్పుడు వరుస సినిమాలతో టాలీవుడ్‌లో బిజీగా ఉన్న శ్రీలీల ప్రస్తుతం తెలుగు ప్రాజెక్టుల విషయంలో కాస్త నెమ్మదించినట్లు కనిపిస్తోంది. ప్రస్తుతం ఆమె చేతిలో కొత్త తెలుగు సినిమా ఏదీ లేకపోవడంతో, టాలీవుడ్‌లో అవకాశాలు తగ్గాయా అనే చర్చ మొదలైంది. దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరావు దర్శకత్వంలో వచ్చిన 'పెళ్లి సందడి'తో గుర్తింపు తెచ్చుకున్న శ్రీలీల, ఆ తర్వాత చాలా మంది అగ్ర హీరోల సరసన వరుస అవకాశాలు అందుకుంది. అయితే 'రాబిన్‌హుడ్', 'మాస్ జాతర', 'ఉస్తాద్ భగత్ సింగ్' వంటి సినిమాల ఫలితాలు ఆశించిన స్థాయిలో లేకపోవడం ఆమె కెరీర్‌పై తీవ్ర ప్రభావం చూపినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే శ్రీలీల పూర్తిగా టాలీవుడ్‌కు దూరమవుతున్నారని చెప్పడం తొందరపాటే. ప్రస్తుతం ఆమె తమిళం, హిందీ చిత్రాలపై ఎక్కువగా దృష్టి పెడుతోంది. తమిళ నటుడు ధనుష్‌తో ఓ తమిళ సినిమాలో నటిస్తుండగా, బాలీవుడ్‌లోనూ కార్తీక్ ఆర్యన్, ఇబ్రహీం అలీ ఖాన్ వంటి హీరోలతో ప్రాజెక్టులు చేస్తోంది. తెలుగులో వరుసగా సినిమాలు చేసిన తర్వాత శ్రీలీల ప్రస్తుతం ప్రాజెక్టుల సంఖ్య కంటే విభిన్నమైన కథలు, మంచి పాత్రల కోసం ఇతర భాషల్లో అవకాశాలపై దృష్టి పెడుతున్నట్లు కనిపిస్తోంది. చాలా కాలంగా వరుసగా కమర్షియల్ చిత్రాల్లో హీరోయిన్‌గా శ్రీలీల కనిపించింది. ఇప్పుడు ఇతర పరిశ్రమల్లో తన పరిధిని విస్తరించుకోవడం ద్వారా కొత్త ఇమేజ్‌ను సొంతం చేసుకునే ప్రయత్నం చేస్తున్నట్లు పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి.

# 'రాకా'లో గిరిజన రాణిగా?

అల్లు అర్జున్ కథానాయకుడిగా అట్లీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సైన్స్ ఫిక్షన్ మూవీ 'రాకా' ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నది. పురాణ, వేద, వర్తమాన కాలాల్ని అనుసంధానిస్తూ సాగే కథాంశమిదని, పునర్జన్మ, ప్రతీకారం అంశాలు ప్రధానంగా ఉంటాయని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ సినిమాలో దీపికా పడుకోన్ కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే. అయితే కథారీత్యా మరో ఇద్దరు నాయికలకు చోటుందని చెబుతున్నారు. బాలీవుడ్ నుంచి వెలువడుతున్న వార్తల్ని బట్టి ఈ సినిమాలో జాన్వీకపూర్, రష్మిక మందన్న కీలక పాత్రల్లో కనిపించబోతున్నారని తెలిసింది. వారి పాత్రల తీరుతెన్నుల గురించి కూడా బాలీవుడ్ మీడియాలో ఆసక్తికరమైన కథనాలొస్తున్నాయి. జాన్వీకపూర్ గిరిజన రాణి పాత్రలో కనిపిస్తుందని, 'రాకా' కథా ప్రపంచంలో ఆమె పాత్రకు చాలా ప్రాముఖ్యత ఉంటుందని చెబుతున్నారు. ఇక రష్మిక మందన్న పురాణకాలం నాటి రక్షకురాలి పాత్రలో కనిపిస్తుందని సమాచారం. అయితే ఇవన్నీ కేవలం ఊహాగానాలేనా? వీటిలో ఏమైనా వాస్తవం ఉందా? అనే విషయాల్లో స్పష్టత రావాలంటే చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సిందే అంటున్నారు. 'రాకా' షూటింగ్ ప్రస్తుతం ముంబయిలో జరుగుతున్నది. వచ్చే ఏడాది డిసెంబర్‌లో ఈ సినిమా విడుదలకానుంది.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223